
# మరణం తరువాత మన స్థితి ఏమిటి ?

## मरने के बाद क्या होता है?



తృతీయ ముద్రణ

గీతాజయంతి 1998 నవంబరు 30

ప్రతులు : 3000

ACC No 98.949

అనువాదం :

**శ్రీ డి.వి.యన్.బి. విశ్వనాధ్**

**మూల్యము : రూ. 5-00**

ప్రతులకు :

**వేదమాత గాయత్రి ట్రస్టు**

**గాయత్రీ శక్తిపీఠం**

నారాకోడూరు 522 222

ఫోన్ : 0863 534440

294.523

# మరణం తరువాత మన స్థితి ఏమిటి?

జీవన ప్రవాహం అనంతం. మనం అనంతకాలం నుండి మనుగడ సాగిస్తూనే ఉన్నాము. అనంతకాలంవరకూ జీవిస్తూనే ఉంటాము. కాని మనం తల్లిగర్భంలో పడినది ఆదిగా మన మనుగడ ప్రారంభమైనదనీ, హృదయ స్పందన ఆగిపోగానే మరణించామనీ భ్రమపడుతూ ఉంటాము. అది అజ్ఞానంతో కూడిన మన అంధవిశ్వాసం. ఆధునిక భౌతికవిజ్ఞానం ప్రకారం జీవుడు ఒక స్వతంత్రశక్తి కాదనీ, శరీరమే జీవమనీ, మృత్యువు అనంతం మన అస్తిత్వం ఉండదనీను. కాని పాపం భౌతికవిజ్ఞానం యింకా బాల్యావస్థలోనే ఉన్నది. విద్యుత్తు యొక్కగతి సంబంధంగా యిప్పటికి మూడు డజనుల సిద్ధాంతాలు ప్రతిపాదింపబడ్డవి. ప్రతి కొత్త సిద్ధాంతమూ అంతకుముందు ప్రతిపాదింపబడిన సిద్ధాంతాలను ఖండిస్తుంది. కాని యింతవరకు విద్యుద్గతి యొక్క వాస్తవ పరిస్థితి మనకు తెలియదు. ఆధ్యాత్మిక విషయాలను భౌతికశాస్త్రంతో ముడిపెట్టడంవలన మనకు దుర్గతి సంభవించింది. శరీరమే జీవమని ఒక శాస్త్రజ్ఞుడంటాడు. ఇంకొక శాస్త్రజ్ఞుని కథనం ప్రకారం మృతాత్మ యొక్క ఆశ్చర్యకరమైన గతివిధులు ప్రామాణికం చేయబడతాయి. మూడవ వైజ్ఞానికుడు ఒక అబోధబాలకుని నోట పూర్వజన్మ కథనం విని ఆశ్చర్యచకితుడవుతాడు. అది పునర్జన్మ సిద్ధాంతానికి బలం చేకూర్చుతుంది. బాలకుడు జన్మించగానే పాలు త్రాగడంప్రారంభిస్తాడు. పూర్వస్మృతి లేకుండానే అతడు ఆవిధంగా ఎటుల చేయగలుగుతున్నాడు? చాలా మంది పసిపిల్లలలో అట్టి అద్భుతమైన గుణగణాలు కనిపిస్తాయి. అట్టి జ్ఞానము పూర్వజన్మకు సంబందించినదేగాని, ఈ జన్మకు సంభందించినది కాదు.

జీవము శరీరము ఒకే వస్తువు కాదు. శరీరానికి దుస్తులు తొడిగినట్లుగానే జీవుడు శరీరాన్ని తొడుక్కుంటాడు. జీవిత మంతా ఒకే దుస్తులు సరిపోనట్లుగానే అనంత జీవితాలవరకూ ఒకే దేహం పనికి రాదు. తడవ తడవకూ మార్చవలసిన అగత్యం ఉన్నది. సాధారణంగా దుస్తులు జీర్ణమైన తర్వాత వదలివేయబడతాయి. కొన్ని సందర్భాలలో కాలిపోయినపుడు కొ్రుపట్టి చినిగిపోయినపుడు, ఎలుకలు కొట్టినపుడు ఇతర కారణాల వలన కొద్దికాలంలోనే వదలివేయటం జరుగుతుంది. శరీరము కూడా సాధారణంగా వృద్ధాప్యం వల్ల జీర్ణమైనప్పుడే జీవుని చేత వదలి వేయబడుతుంది. కొన్ని ఆకస్మిక కారణాలవల్ల అల్పాయువులోనే వినర్జింపబడుతుంది.

మృత్యువు ఏవిధంగా వస్తుందనే జిజ్ఞాస సహజమే. తత్వవిదులైన యోగుల కథనంప్రకారం, మృత్యువు ఆసన్నమయ్యే కొద్దికాలం ముందు మనుష్యునకు మనోవేదన, పీడ కలుగుతుంది. దీనికి కారణం నాడులలోని ప్రాణము కదలి ఒకే చోట ఏకత్రితం కావటం. కాని పూర్వాభ్యాస దోషం వల్ల ఆ ప్రాణశక్తి తిరిగి మరలిపోవటంవల్ల ఆఘాతం కలుగుతుంది. ఆ పీడకు కారణం రోగం వల్ల, దెబ్బలవల్ల ఇతర కారణాల వల్ల మృత్యువు కలిగేటే వాని వలన కూడా పీడ కలుగుతుంది. మరణానికి ముందుగా ప్రాణి చాలా అవస్థలు పడుతుంది. కాని కొద్ది సేపటికి మూర్ఛావస్థను పొందుతుంది. అట్టి అచేతనావస్థలో ప్రాణం బయటకు పోతుంది మరణ సమయంలో మనుష్యుని సమస్త బాహ్య శక్తులూ అంతర్ముఖమవుతాయి. తరువాత స్థూల శరీరాన్ని వదలి బయటకు వస్తాయి. పాశ్చాత్య యోగుల మతం ప్రకారం జీవుని సూక్ష్మశరీరము కప్పు రంగులో బయటకు పోతుంది. భారతీయ యోగులు శుభ్ర శ్వేతవర్ణ జ్యోతివలె ఉంటుందని తెలుపుతారు. జీవితకాలంలో జరిగిన చాలా విషయాలను

మరణించాయి, మస్తిష్కంలోని సూక్ష్మకోశికలలో సుషుప్తావస్థలో ఉండిపోయిన జరుగుతుండే మరణకాలంలో అవన్నీ ఒక్కసారిగా జాగృతి చెంది మూకుమ్మడిగా బయటికి వస్తాయి. ఆ కారణంగాకొన్ని క్షణాలలోనే జీవితకాలంలో జరిగిన సంఘటనలన్నీ సినిమా చూసినట్లు చూడటం జరుగుతుంది. ఈ సమయంలోనే మనస్సుకు గల అద్భుతమైన శక్తిని గురించి తెలుస్తుంది. అప్పుడు చూసే సంఘటనలలో సగం మానసిక చిత్రాలనే చూడటానికి జీవితకాలం చాలదు. కాని ఆ సమయంలో కొన్ని క్షణాలలో అన్నీ కనిపిస్తాయి. మరణానంతరం ఆ సంఘటనలన్నీ మనిషివెంట సంస్కారాలుగా సూక్ష్మాత్మ వెంటనంటి ఉంటాయి. కాని ఆ సమయంలో మనస్సుకు కలిగే వ్యధ వర్ణనాతీతము. ఒక్కసారిగా వెయ్యితేళ్ళు కుట్టినంత బాధ కలుగుతుంది. ఉదాహరణకు ఒక సమయంలో సగం స్వప్నంలో ఖడ్గంతో తన కుమారుని శిరస్సును ఖండించాడు తరువాత అతని మానసిక వ్యధ వర్ణనాతీతం. సరిగా అటువంటి పరిస్థితే కలుగుతుంది. జీవితంలో ఎంతో సమయాన్ని ఎన్నో అవకాశాలను లభించిన వాటిని సదుపయోగం చేసుకోలేకపోయానే అనే వ్యధ కలుగుతుంది.

వృత్తి మరణానంతరం శరీరానికి కష్టం లేక పోయినా, మనస్సుకు అపరిమిత వ్యధ కలిగినట్లే, మరణానంతరం శారీరక వేదన లేకపోయినప్పటికీ మానసిక వ్యధ భరించలేనంతగా ఉంటుంది. రోగం మొదలైన శారీరక పీడలు మనస్సు అంతర్ముఖం కాగానే అదృశ్యమైపోతాయి. మృత్యువుకు పూర్వ క్షణాలలో శరీరం తన కష్టాలను సహించుకుంటుంది. రోగం వల్ల గాని దెబ్బల వల్ల గాని శరీరానికి, జీవికి గల బంధాలు క్రమంగా తొలగిపోనారంభిస్తాయి. మగ్గిన పండు చెట్టునుండి రాలుతుందే అవస్థలో, శరీరానికి వేదనలు, అశాంతి కలుగగానే మృత్యువు సంభవిస్తుంది. నోరు, కళ్ళు, చెవులు, ముక్కురంధ్రాల ద్వారా ప్రాణ శక్తి నిష్క్రమిస్తుంది.

దుష్ప్రవృత్తి గలవారు మరణించేటప్పుడు మాత్రం మలమూత్ర రంధ్రాల గుండా నిష్క్రమిస్తుంది. యోగి బ్రహ్మరంధ్రం ద్వారా ప్రాణత్యాగం చేస్తాడు.

శరీరము నుండి నిష్క్రమించినంతనే జీవము ఒక విచిత్రమైన అవస్థలో పడుతుంది. కష్టపడి చాకిరి చేసిన తరువాత మెత్తని శయ్యపై పరుండగానే నిద్ర వచ్చినట్లుగా ఉంటుంది. మృతాత్మ జీవితమంతా పడిన శ్రమకు అటువంటి నిద్రావస్థ అవసరం. ఈనిద్ర వల్ల జీవునికి గొప్ప శాంతి కలుగుతుంది. ముందు ముందు చేయవలసిన పనులు చేయటానికి తగిన శక్తి లభిస్తుంది. మరణించగానే నిద్ర రాదు. కొంత అవధి ఉంటుంది. దానికి షుమారు ఒక నెలరోజులు పట్టవచ్చు. దానికి కారణం మరణించిన తరువాత గూడా జీవిత వాసనలు ధృఢంగా ఉంటాయి. నిదానంగా అవి శిథిలమై అదృశ్యమవుతాయి. ఎక్కువగా శ్రమ చేసిన వెంటనే మన రక్త ప్రసరణ తీవ్ర గతి నందుకుంటుంది. పక్కమీద పరున్నతరువాత మెలకువగా ఉన్నంతసేపూ తీవ్రంగానే వుంటుంది. మృతాత్మ స్థూలశరీరాన్నివదలిన తరువాతసూక్ష్మశరీరంలో ప్రస్ఫుటిత మవు తుంది. సూక్ష్మశరీరనిర్మాణం అచ్చుగాస్థూలశరీరంవలెనే ఉంటుంది. వృతాత్మకు శరీరం యింత తేలికైపోయిందేమి, పక్షి వలె గాలిలో ఎగురుతున్నానేమిటి అని లోలో ఆశ్చర్యం కలుగుతుంది కోరిన విధముగా కోరిన చోటికి వెళ్ళగలదు స్థూలశరీరాన్ని వదలిన తరువాత మృతాత్మ కొంత కాలం వరకూ మృత శరీరం సమీపంలోనే సంచరిస్తుంది. చుట్టూచేరి ఏడుస్తున్న పరిజనులను ఓదార్చాలనీ, తన శరీరంలోనికి తిరిగి ప్రవేశించాలనీ ప్రయత్నిస్తుంది. కాని, సాధ్యం కాదు. ఒక ప్రేతాత్మ ఇలా అన్నది. ''నేను మరణానంతరం గొప్ప నిర్జీవ స్థితిలో పడి ఉన్నాను. స్థూల శరీరం మీద, బంధుజనులమీద మోహం వలన వారితో మాట్లాడాలని ఆరాటం. నేను అందర్ని చూస్తూనే

ఉన్నాను.కాని ఎవరూ నన్ను గమనించటం లేదు. నేను అందరి మాటలు వింటూనే ఉన్నాను. కాని నామాటలే వినేవారే లేరు. చాలా.బాధ కలిగింది. సంతోషం కలిగించే విషయం, నా శరీరం చాలా తేలిక్కావటం; ఎంతో వేగంతో పలువైపులకూ ప్రయాణం చేయగల్గటం, జీవితమంతా నేను మరణమంటే భయపడ్డాను. కాని ఇప్పుడు నాకు భయమంటే ఏమిటో తెలియదు. సూక్ష్మశరీరంలో ప్రస్ఫుటితం కావటంవల్ల, స్థూల శరీరం మీద మమత లేదు. దానికి కారణం నా నూతన శరీరం. పూర్వ శరీరంతో పోలిస్తే చాలా మంచిగా ఉన్నది. నా అస్థిత్వంలో మార్పేమీకనిపించలేదు. నా చేతులూ, కాళ్ళు ఆడిస్తుంటే మామూలు గానే ఉన్నది. మరణించినట్లేమీ లేదు. అప్పుడు నాకు తెలిసి వచ్చినది. మరణం అంటే ఒక శరీర పరివర్తన ప్రక్రియ మాత్రమేగాని, భయపడనవసరం లేదు.

మృత శరీరానికి అంత్యేష్టి జరిగేంతదాకా, మృతాత్మ మృతశరీరం దాదాపుననే తిరుగుతూ ఉంటుంది. దహనమైన తరువాత నిరాశచెంది మనసును మరో ప్రక్కకు మరలుస్తుంది. అయినప్పటికి చాలా రోజుల వరకూ అటూ ఇటూ తిరుగుతూ ఉంటుంది. అధిక అజ్ఞానం వల్ల, మాయా మోహాల కారణంగా మృతాత్మ శ్మశానాలలోనే ఎక్కువగా సంచరిస్తుంది. తరువాత తన ప్రియజనుల చెంత ఉండటానికి ప్రయత్నిస్తుంది. వృద్ధాప్యంలో మరణించిన వారికి వాసనలు తక్కువగా ఉంటాయి. అందువల్ల వారు త్వరలోనే నిద్ర లోనికి వెళ్ళిపోతారు. తరుణులలో వాసనలు అధికంగా ఉండటం వల్ల చాలా కాలం విలపిస్తూ ఉంటారు. వారిలో హెచ్చు మంది అకాల మృత్యువు వాతబడినవారోలేక ఆత్మహత్య చేసుకున్న వారో అయి ఉంటారు.హఠాత్తుగా, ఉగ్రవేదనతరువాత మృత్యువాత బడినందుననూక్ష్మశరీరంలో స్థూలశరీరానికి సంబంధించిన

పరమాణువులు ఎక్కువ పరిమాణంలో అంటిపెట్టుకొని ఉంటాయి. అందువల్ల మరణానంతరం వాని శరీరం కొంత జీవించి, కొంత మరణించి, కొంత స్థూలంగా, కొంత సూక్ష్మంగా ఉంటుంది. అటువంటి ఆత్మలు ప్రేత స్వరూపంలోకనిపిస్తూ అదృశ్యమవుతూంటాయి.సాధారణ వృత్యువాతబడిన వారికి ఈవిధంగా జరగదు.అందుకు విశేష ప్రయత్నం,తపస్సూ కావాలి.కాని అపఘాతం ( Accident )వల్ల మరణించినవాని ఆత్మ శక్తివంతమైన ప్రేతరూపంతో కనిపిస్తుంది.దాని విషమ మానసిక పరిస్థితి నిద్రనుదరిజేరనీయదు.అటువంటి ప్రేతాత్మలు ఇంద్రియ వాసనాతృప్తికి,ఏదో ఒక పెద్దకసితీర్చుకోవటానికి ప్రయత్నం చేస్తుంటాయి, అటువంటిప్రేతాత్మలను కొందరు తాంత్రికులు వశపరచుకొని బానిసలను చేసుకొంటారు.అటువంటి సమయంలో ప్రేతాత్మలు ఆతాంత్రికులపై ప్రసన్నతతో ఉండక,విపరీతమైన క్రోధంతో రగిలి పోతూ ఉంటాయి.అవకాశం దొరికితే వాడిని చంపివేస్తాయి.బంధమనేది ఎవరికీ యిష్టంకాదు. బంధంతొలగించుకోలేక కొన్నిప్రేతాత్మలు తాంత్రికుని ఆజ్ఞలమేరకు సర్కస్‌లో సింహాలవలే అణగి మణిగి ప్రవర్తిస్తూ ఉండటం వాటికి ఎంతో దుఃఖాన్ని కలిగిస్తుంది. కట్టి వేయబడిన ప్రేతం ఒకేచోట ఉంటుంది. మాటి మాటికి నివాస స్థానాన్ని మార్చుకోదు.

కొలదిగా వాసనలుగలిగి,లేదా ప్రబుద్ధ చిత్తము కలిగినధార్మికులు అంత్యేష్టి అనంతరం పాతసంబంధాలన్నింటినీ వదలుకొని, ఉదాసీన వైఖరిని అవలంబిస్తారు. ఉదాసీనత కలుగగానే నిద్ర వస్తుంది.విశ్రాంతి వలన నూతనశక్తి కలుగుతుంది. గాబట్టి విశ్రాంతికి అట్టి నిద్ర అవసరం. ఆ నిద్ర ఎంతకాలం ఉంటుందనేది ఒక నియమానికి కట్టుబడి ఉండదు. అది

జీవుని యోగ్యతపై ఆధారపడి ఉంటుంది. చిన్నపిల్లలకు, కష్టపడి పనిచేసే

వారికి నిద్ర ఎక్కువ మోతాదులో అవసరం. వృద్ధులకు , విశ్రాంతిగా గడిపేవారికి తక్కువ మోతాదులో నిద్ర సరిపోతుంది. సాధారణంగా మరణానంతరం కలిగే నిద్ర మూడు సంవత్సరాలు ఉంటుంది. అందులో ఒక సంవత్సరం గాఢనిద్ర కలుగుతుంది. అప్పుడు సూక్ష్మేంద్రియాల సంవేదనను గ్రహించటం సాధ్యపడుతుంది. రెండవ సంవత్సరం నిద్రాభంగమై మునుపటి తప్పులను సరిచేసుకోవటం, ముందుకాలానికి అవసరమైన యోగ్యతను సంపాదించుకోవటానికి ప్రయత్నం జరుగుతుంది. మూడవ సంవత్సరం కొత్తజన్మ ధరించే అన్వేషణలో గడుస్తుంది. ఇది సామాన్యంగా జరిగేది. కొందరు విశిష్ట వ్యక్తులు ఆరు నెలల లోనే తిరిగి గర్భంలో ప్రవేశిస్తారు, కొందరికి అయిదు సంత్సరాలు పడుతుంది. ప్రేతాత్మలు పన్నెండు సంవత్సరాల వరకూ ఉండవచ్చు. ఆ విధంగా రెండు జన్మల మధ్య అత్యధికమైన అంతరం పన్నెండు సంవత్సరాలు.

## పరలోకం ఎలా ఉంటుంది ?

పరలోకానికి దూరంతో సంబంధం లేదని చెప్పబడింది. ఎక్స్‌రేలు ఘనపదార్థాన్ని చొచ్చుకొని పోవటం మనకు తెలుసు. వాకిలి తెరగూడా మనకు అడ్డమేగదా ! చలి, వేడి ప్రభావం చాలా అంశాలలో బయటి ప్రతిబంధాలను తొలగించుకుని లోపలకు పోగలవు. ఆవిధంగానే సూక్ష్మ తత్వాలకు, స్థూలపదార్థాలు అడ్డురావు. వాయువు భూమి నలు దిశలా సముద్రంవలె చుట్టుముట్టి ఉంటుంది. నీటిలో చేపలవలెనే గాలిలో మనం మసలుతున్న సంగతి గమనించం, సాధారణంగా మనంగాలిలో తిరిగినట్లుగానే, బహుశా చేపలు నీటిలో స్వేచ్ఛగా తిరుగుతూ ఉండవచ్చు. మృతాత్మసూక్ష్మతత్వాలతో కూడి ఉంటుంది. ఈథరుతత్వం వలెఎక్కడికైనా పోగలదు. పరలోకం అనేది ప్రత్యేకంగా ఎక్కడో లేదు. అది అంతటా వ్యాపించి ఉన్నది. అందు నివసించేవారు తలచుకుంటే భూమి, జల, పర్వత

గ్రహ నక్షత్రాల మధ్య ఎక్కడికైనా సంచారం చేయగలరు, వారికి కావలసిన సదుపాయాలు ప్రతిచోటా ఏర్పడతాయి.

ఇక్కడ మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. మృతాత్మ వెంబడి తన ఆలోచనలు, స్వభావం, విశ్వాసాలూ, అనుభవాలు ఉంటాయి. ఇళ్ళలో నివసించడం, దుస్తులను ధరించడం, భోజనం చేయటం జీవితమంతా చేయటం వలన వాటిమీద విశ్వాసం ధృడమవుతుంది. అన్న వస్త్రాలు, ఇల్లు లేకుండా మనుగడ సాగించటమనేది మనిషి ఊహకు అందని విషయం. అటువంటి ధృఢవిశ్వాసాలు నిలిచి ఉన్నందున ,సూక్ష్మశరీరము ఇంద్రియాలు ఉత్పన్నమవుతాయి. ఆ విశ్వాసాల ఆధారంగా పరలోకంలో వారి కొరకు గృహం,వస్త్రాలు, ఆహార విహారాలు వంటి వ్యవస్థ కల్పింపబడుతుంది. మేము ఇళ్ళలో నివసిస్తున్నాము, వస్త్రాలు ధరిస్తున్నాము, అన్నం తింటున్నాము అని మృతాత్మలు అనుకుంటాయి గాని, అవి భావనలు మాత్రమే.ఒక పరమహంస నిర్జనారణ్యంలో దిగంబరుడై కందమూల ఫలాలు తింటూ జీవిస్తే అతనికి పరలోకం గూడా ఆవిధంగానే ఉంటుంది. భూత ప్రేతములు కొన్ని విశేష స్థానాలలో నివసించవచ్చునుగాని, సాధారణ క్రమానుసారంగా చరించే ప్రాణి స్థానసంబంధమైన బంధాలతో బంధితుడు కాడు. అతడు నివశించే ప్రదేశం అతని యిచ్ఛానుసారంగా ఉంటుంది. స్త్రీ,పురుష లింగ భేధం ఉంటుంది. అది కూడా విశ్వాసాలపైనే ఆధారపడి ఉంటుంది. స్త్రీలో పురుష భావనలు కలిగితే కొన్నాళ్ళు నపుంసకంగా ఉండి తరువాత పురుషుడిగా మారుతుంది. పురుషుని విషయము అంతే. తరువాత జన్మ పరివర్తన చెందిన భావాన్ని అనుసరించి ఉంటుంది. అదంతా అపవాదం. సాధారణంగా లింగ పరివర్తనము మీద ఏ జీవికి అభిలాష ఉండదు. శరీర సంబంధమైన అయోగ్యతలన్నీ పరలోకంలో నిలచి పోతాయి. బాలురు అసంపూర్ణమస్తిష్కం కలవారు, అంగ వికలురు వాటిని

వదిలివేస్తారు. దానికి కారణం అవి శరీరానికి సంబంధించినవే గాని, మనస్సుకు కాదు. శరీర లోపాలు జన్మాంతరాలలో కలగవు.

పరలోకంలో యిచ్ఛానుసారంగా ఒక జీవి మరొక జీవిని కలవవచ్చు, కోరినట్లు వారు మరో పరలోక వాసివలె కనిపించవచ్చు, ఆలోచనలలో మార్పును తీసుకురావచ్చు. ఆకలయిక ఇరువురు చేతనల కలయిక . ఆలోచనలు యిచ్చిపుచ్చుకోటం జరుగుతుంది గాని శరీరం కనిపించదు. దానికి కారణం సూక్ష్మశరీరం చూడడానికియోగ్యమైనది కాదు, ఇల్లు,వస్త్రాలు, భోజనం కల్పనను అనుసరించి ఎవరికి వారికి లభిస్తాయి. అవిగూడా రెండవ వారికి కనిపించవు. స్వర్గ ,నరకాల మరోపరిచయంలభిస్తుంది. ఒకరు కుంభీపాకంలో ఉన్నారా,రౌరవంలో ఉన్నారా అనేది తెలియదు.స్వర్గలోకంలో నివసించే ఆత్మల శరీరంలో ఒకవిధమైన తేజస్సు ఉంటుంది.దానితో వారు సుఖం అనుభవిస్తున్నారని తెలుస్తుంది. కాని వారిలో గిర్మాలో ఉన్నారో, జన్నత్‌లో ఉన్నారో,సురపురంలో ఉన్నారో తెలియదు.దానికి కారణంఅవన్నీ వారివారి కల్పనలు,బయటకు కనిపించవు.మృతాత్మలు పరస్పరం సంభాషించగలవు.కొన్ని మృతాత్మలు పూర్వపరిచయం గల మృతాత్మలతో కలసి ఉండాలనిఅనుకోవడంతోవారంతా ఒకసముదాయంగా ఉంటారు.అట్టి సదుపాయమే క్రిందలోకంలోను ఏర్పడుతుంది. ఉన్నతలోకవాసులు జన్మ జన్మాంతరాలుగా ఆకర్షింపబడిన ప్రాణులతో పాటు తమ సంబంధాన్ని ధ్యానంలో ఉంచుకొని ఈభ్రమబంధనముల వ్యర్ధతను అర్థంచేసుకొని, మోహజాలంనుండిదూరమై ఆత్మోన్నతికై ఏకాంత సాధన చేస్తారు. ఆత్మలు ఇతరుల శాసనాలకు,అధికారానికి లోబడి ఉండవు,జీవులను శాసించేది వారి అంతరాత్మమాత్రమే.

శ్రాద్ధం పెట్టటం వలన, స్మారక చిహ్నాలు కట్టినందువల్లకలిగిన

పుణ్యఫలం కర్తలకే లభిస్తుంది. ఈ దానపుణ్యము పరలోకవాసికి విశేషమైనసహాయాన్ని కలిగించదు, దానికి కారణం అట్టి ఉదారమైన ఆలోచనలు వీరివి కాకపోవటం. పుణ్యఫలం ఒకరిది మరొకరికి మార్పు చెందదనే నిశ్చయం ఎలా చేసిన వాడు అలా మరణిస్తాడు. కాని నా వారసులు ఇటువంటి పుణ్యకర్మలు చేస్తున్నారు గదా అని పరలోకవాసులు సంతోషిస్తారు వారి ప్రియజనులకు అవసరమైన సహాయాన్ని అందిస్తారు. తమ దగ్గరి వారు ఏడుస్తూ ఉంటే భాధపడుతూ ఉంటే చూచి వీరూ బాధపడతారు. అందువలన మృతిచెందినవాని బంధువులు దుఃఖాన్ని ప్రదర్శించకుండా శాంతంగా ఉండటం మంచిది. ఉన్నతమైన ఆలోచనలు కలిగి ఉండటం మంచిది.

## స్వర్గం --- నరకం

ఈశ్వరుడు కరుణామయుడు. ఆయన ప్రాణులకు సంపూర్ణమైన స్వాతంత్ర్యాన్ని ప్రసాదించాడు. తలచిన పనులను చేసుకుంటూనే సచ్చిదానందాన్ని పొందవచ్చు. ఎవరెన్ని తప్పులు చేసినా పరమేశ్వరుడు కోపించడు . ఎవరినీ ద్వేషంతో దండించడు. కాని ఆయన రచించిన వ్యవస్థలో, జీవులు తమ తప్పులకు తగిన దండన అనుభవించవలసిరావటం అనేది భవిష్యత్తులో ఎక్కువ యోగ్యతను పొందటంకొరకే. స్వర్గ నరకాల వ్యవస్థ ఈదృష్టికోణంతోనే రచింపబడింది. ఎవరికైనా జైలుశిక్ష విధించడానికి జడ్జిగారి మనస్సులో అతని మీద ద్వేషం కారణం కాదు. అతడు చేసిన తప్పులకు పరిణామంగా శిక్షననుభవించాలి గాబట్టి. అందువలన నేరస్తునిలో మార్పు వచ్చిఅతడు ఉత్తముడుగా మారాలనే ఉద్దేశ్యం అందులో ఉన్నది. మృత్యువు అనంతరం జీవునికి స్వర్గంగాని నరకంగాని ప్రాప్తిస్తాయి. దీనిని అన్ని మతాలు అంగీకరించాయి. మృత్యువు పునర్జన్మ మధ్యకాలంలో

తప్పునిసరిగాజీవుడు స్వర్గ-నరకాలను అనుభవించవలసిందే. ఈవ్యవస్థ వలన పూర్వకాలంలో చేసిన, తప్పులను పాపాలను క్షాళం చేసుకొని భావి జీవితం ఆపదలు లేకుండా గడపటం జరగాలని భగవంతుని కోరిక.

మూడు సంవత్సరాల కాలం గానీ, అంతకు ఎక్కువ,తక్కువలతో గానీ, జీవుడు పరలోకంలోనే నివాసం చేయాలని అదృశ్యచేతన భావిస్తుంది. అందులో మూడవ వంతు నిద్ర లోనే గడిచిపోతుంది. అందువలన జీవునికి తగినంత విశ్రాంతి లభిస్తుంది. ఆ తరువాత జీవుడు ఆరోగ్యవంతంగా నిద్ర లేస్తాడు. గతాన్ని గురించి ఆలోచన ప్రారంభమవుతుంది. మరో మూడవ వంతు కాలం ఈ సింహావలోకనంలో గడిచిపోతుంది. పూర్వం అతడు చేసిన పాపకర్మాదులు , పుణ్యకార్యాలు అతని చేతనలో పొరలు పొరలుగా ఏర్పడి ఉంటాయి. ఉల్లిపాయ పొరల వలె ఒక్కొక్కటి ఊడిపోయి చివరకి కర్మఫలాన్ని అనుభవించడానికి తగిన బీజం మాత్రమే మిగులుతుంది. మానవుడు తప్పులు చేసి మరచిపోతాడు. కాని సాక్షిభూతమైన అతని ఆత్మ మాత్రం వాటిని విస్మరించదు. ఉదాహరణకు మనం దొంగతనము చేసేటప్పుడు అది తప్పనే అంతరాత్మ హెచ్చరిస్తూనే ఉంటుంది. కాని ఆ హెచ్చరికను మనం పెడచెవిన పెట్టటం జరుగుతుంది. దొంగతనం చేయుటం జరుగుతుంది. ఎవరూ ఆదొంగతనాన్ని చూడక పోవచ్చు. అందువల్ల దండన లభించదు. కాని ఆదొంగతనము యొక్కబీజము,సారవంతమైన భూమిలో గోధుమ గింజ నాటబడినట్లు ఆత్మక్షేత్రంలో నిలచిపోతుంది. నిదానంగా అది పెరిగి పెద్దద వుతుంది.

నరకం అనేక రకాలుగా వర్ణింపబడినది. ఒక్కొక్క మతం దానిని ఒక్కొక్క విధముగా వర్ణన చేసింది. కుంభీపాకము,వైతరిణీ, రౌరవము,డోజింగ్, హెల్ (HELL) అన్నీ అర్ధసత్యాలే గానీ,సత్యమే.

మాఅభిప్రాయాన్ని బట్టి ఎవరి నరకం వారిది. ఎందరు ప్రాణులుంటేఅన్ని నరకాలు ఉంటాయి. దానికి కారణం ఎవరి దృష్టికోణం వారిది కావటం. ఒకరికి అంగవైకల్యం దుఃఖకారణం కావచ్చు. అదే బిచ్చగానికి వరం. ఆ అంగవైకల్యం తొలగిపోతే అతనికి భిక్ష లభించక దుఃఖకారణమవుతుంది., ఉరిశిక్ష అంటే కొందరు భయ భ్రాంతులవుతారు. కొందరు ఆనందంగా పాటలు పాడుతూ ఉరిశిక్షననుభవిస్తారు. కుంభీపాక నరకం వర్ణన ప్రకారం ఒక నూయి వంటిది. అందులో కత్తులు ఉండి కదిలినప్పుడల్లా శరీరాన్ని ఛేదిస్తూ భాధ కలిగిస్తాయి. అదే నరకం కొందరి మానసిక పరిస్థితి వల్ల బాధకలిగితే కొందరు కొంతసేపు భాధపడి తరువాత నవ్వుకోగలరు. ఎవరి మానసిక పరిస్థితి వారిది.

పురాణాలలో వర్ణింపబడిన దానిని బట్టి యమదూతలు యమపాశంతో జీవుని బంధించి నరకానికి ఈడ్చుకుపోతారు. ఆయమదూతలు స్వతంత్ర ప్రాణులు కాదు. కేవలము జీవుని మానస పుత్రులు జీవుడు నరకంలో ఉన్నంత వరకే వారు ఉంటారు తరువాత నశిస్తారు. ఒకరికొకరు జన్మించిన యమదూతలు మరొకరికి దండనవిధించలేరు. నిజానికి పరలోకంలో బౌతికజీవనంసమాప్తమై, ఆధ్యాత్మిక జీవనం మొదలవుతుంది . వైజ్ఞానికుల మతం ప్రకార ము బాహ్య మనస్సు అంతరించి పోతుంది. అంతర్మనస్సు జన్మిస్తుంది. వకీలుర వాక్చాతుర్యము పండితుల సాహితీచర్చలు యిక్కడ మచ్చుకైనా కనిపించవు. జీవించి వున్నప్పుడు బాహ్య మస్తిష్కంవలే జీవుని పాపఫలం కొమ్మలు,రెమ్మలతో, ఫల , పుష్పాలతో నిండుగా వుంటుంది. మనస్సు, బుద్ధి, చిత్తము , అహంకారము, పది ఇంద్రి యములు వీటితో కూడిన సూక్ష్మ శరీరము జీవించి వున్నపుటి గుప్త మస్తిష్కము వలె అచేతనంగా వుంటుంది.

ఇంద్ర జాలము చేసేటప్పుడు (HYPNOTISM) బాహ్య మస్తిష్కం నిద్రి స్తుంది.అంతర మస్తిష్కానికి నీవు నీటిలో ఈదమని ఆజ్ఞాపిస్తే, నీటిలో ఈదుతున్న భావన కలుగుతుంది. నరకము యొక్క అనుభవం గూడా ఇదేవిధంగా వుంటుంది. నరకం, యమదూతలు ప్రత్యేకంగా వుండవు. నరలోకంలో న్యాయమూర్తులు, జడ్జీలు, గుమాస్తాలు, పేష్కారులు వుండరు. ప్రతి రోజూ కోట్ల ప్రాణులు మరణిస్తూ వుంటాయి.వాటన్నిటికి దండన విధించడానికి అంతకు రెట్టింపు యమదూతలు కావాలి. లక్షల, కోట్ల, ఆఫీసులు, జైళ్ళు, నరకాలు కావాలి. అందువల్ల వాస్తవానికి జరిగేది ఎవరి నరకాన్ని వాళ్ళు సృష్టించుకోవటం ఆనరకం వారితోనే నశించిపోతుంది.

అంతరాత్మలో పేరుకునివున్న పాపసంస్కారాలు ప్రకాశం రూపంలో ప్రత్యక్షమైనప్పుడు ఎంతో శక్తివంతంగావుండి, సూక్ష్మ శరీరాన్ని బలవత్తరంగా ఆకర్షిస్తాయి. ఒక రకమైన సర్పం కండ్లతో తీక్షణంగాచూచి పక్షులను బలవత్తరంగా ఆకర్షించినట్లే యిది గూడా. అటువంటి సమయంలో వేరే ఏదో స్వతంత్ర శక్తి యమదూతలరూపంలో ఈడ్చుకుపోతున్నట్లు భావన కలుగవచ్చు. ఈయమ దూతల రంగు, రూపం, ఆకారం ఎవరి భావనలను బట్టి వారికి ప్రత్యేకంగా వుండవచ్చు హిందువుల కు తిలకం పెట్టుకుని, గదను ధరించిన యమదూతలు ప్రత్యక్షం కావచ్చు ముస్లింలకు గడ్డంతో, టర్కీటోపీతో ప్రత్యక్షంకావచ్చు. ఇంగ్లీషు యమదూతలు టోపీ, నెక్‌టై ధరించి కనిపించవచ్చు వారుమాట్లాడటం కూడా హిందీ, అరబీ, ఆంగ్ల భాషలలో కావచ్చు. ఎవరి విశ్వాసాలనుబట్టి వారికి అనుగుణంగా ఈయమదూతలు కనిపిస్తారు.

ఒకరికి కనిపించే యమదూతలు పెద్ద కోరలు గలిగివుంటారు. మరొకరికి మిడిగుడ్లతోకనిపిస్తారు ఈయమదూతలను, చూచేవారి సంస్కారతేజంగా భావించవచ్చు సూక్ష్మశరీరంతనకోరికకు విరుద్ధంగా దండన

లు విధించవచ్చు. దుష్కర్మలఫలితం దుఃఖమే. సూక్ష్మశరీరం వేదనలు బాధలు, కష్టాలు అనుభవించడానికి అంతరాత్మ ఒకస్వతంత్రనరకాన్ని నిర్మిస్తుంది. ఇందులో ఇనుప ముక్కుల కాకులు, గ్రద్దలు, దాటనలవికాని వైతరణీనది. చమురు భాండీలలో భారీగా వేయించడానికి ఏర్పాట్లు, ఇవన్నీవుంటాయి. లేదా కేవలం అవమానాలు, అపహాస్యాలు, తిట్లు పొందటంతో సరిపోవచ్చు ఎవరి మానసిక పరిస్థితినిబట్టి వారి అనుభవం ఉంటుంది. ఈనియంత్రణ అంతా జీవుడు దుఃఖాన్ని అనుభవించటానికి మాత్రమే. పాపాలకి తగిన ఫలితం అనుభవించాలని జీవుడు గ్రహించాలి. తన్ను తాను సంస్కరించుకొనేటంతవరకూ జీవునికి ఈనరకలోకానుభవం ఉంటుంది. న్యాయమూర్తి చిన్నచిన్న అపరాధాలకు స్వల్పదండన విధిస్తే, పెద్దనేరాలకు దండన పెద్దదిగా వుంటుంది. దానికి కారణం చిల్లరనేరాలు చేసే వారి మనోభూమి శీఘ్రంగా పరిష్కరింపబడుతుంది. కాని హత్యలు మొదలైన గొప్ప అపరాధాలు చేసే వారి మనోభూమి కఠోరంగా వుండటం వలన సంస్కరింపబడటానికి చాలా కాలం పడుతుంది. నరక దండనలు గూడా యిదే విధంగా వుంటాయి. దుష్కర్మల ప్రభావము పొరలు పొరలుగా ఊడి వచ్చి నశించిపోతుంది. సూక్ష్మ శరీరానికి ఇంద్రియాలు గూడా వుంటాయి. వాటితో పాటు మనస్సు కూడా వుంటుంది.

శారీరక పాపాలకు శారీరక దండన, మానసిక పాపాలకు మానసిక దండన విధింపబడుతుంది. ఎక్కువగా తింటే కడుపునొప్పి కలుగుతుంది. కారం ఎక్కువగా తింటే కడుపులో మంట పుడుతుంది. అదే విధంగా చేసిన పాపాలకు తగిన శిక్షను అంతరాత్మయే విధిస్తుంది. ఇందులో మరొకరి ప్రమేయము వుండదు. పాపానికి తగిన శిక్ష కొంతవరకు జీవిత కాలంలోనే అనుభవించవలసి రావచ్చు. మిగిలిన దానికి ఫలితాన్ని పరలోకంలో అనుభవించవలసి ఉంటుంది. పరమాత్మ ఏర్పాటు చేసిన వ్యవస్థననుస

రించి, తిరిగి జన్మ ఎత్తేముందే పాపాలకు తగిన ప్రాయశ్చిత్తం విధింపబడి ప్రక్షాళనం చేయబడుతుంది. తిరిగి జన్మించినపుడు వాటి ప్రభావము చూపే అవసరం రాకుండా ఉండటానికి, గాయుపడిన సైనికులను సేనాపతి ఆసుపత్రికి పంపి, గాయం మానినంతవరకు విశ్రాంతి నిస్తారు. అంతే గాని యుద్ధభూమికి పంపడు. ఆవిధంగా చేస్తే ప్రయోజనం ఉండదు గదా: కొన్ని ప్రత్యేక పరిస్థితులలో తప్పితే, పాపఫలమంతా పరలోకంలోనే అనుభవంలోకి వస్తుంది. నరకలోకానుభవం, పాపఫలాన్ని అనుభవించి, నశింపజేసుకోవటం మాత్రమే గాక, పాత అలవాట్లను, దుష్ప్ర వృత్తులను మాని మంచి అలవాట్లను పెంపొందించుకోవడానికి గూడా ఉద్దేశింపబడింది. దొంగతనము చేసేటప్పుడు దొంగ గొంతుపాడి ఆరిపోతుంది. దుర్మార్గం చేసేటప్పుడు కాళ్ళు వణుకుతాయి. అదంతాగతంలో పాపాలకు పొందిన ప్రాయశ్చిత్తం యొక్క స్మరణ వల్ల జరుగుతుంది. కాని దురదృష్టవశాత్తూ అంతారాత్మ ప్రబోదాన్ని పెడ చెవిని బెట్టి మనిషి పాపకర్మలకు ఉద్యుక్తుడవుతూనే వున్నాడు.

## స్వర్గము

పాపకర్మలకు ఫలితం నరకమైనట్లే, శుభకర్మలకు ఫలితం స్వర్గం. పాపమేమిటి? పుణ్యమేమిటి? అనే విషయంలో చాలా చర్చలు జరుగుతున్నాయి. ఎన్నో గ్రంథాలు ముద్రించబడ్డాయి. మనం తెలుసుకోవలసింది మాత్రం ప్రేమ, హృదయ పవిత్రతలతో ఏపని చేసినా అది పుణ్యమే . స్వార్థంతో, ద్వేషంతో ఏపని చేసినా అది పాపమే. పాపపుణ్యములను గురించి వాఖ్యానం చేసే శక్తి బుద్ధికి లేకపోవచ్చు గాని అంతరాత్మకు ఉన్నది. మూగవాడు మిరాయినిగురించి, పకోడీల రుచి గురించి చెప్పలేక పోవచ్చునేమోగాని అతనికి అనుభవపూర్వకంగా తెలుసు.

పుణ్యకర్మలు చేసిన వెంటనే అతడు అంతరాత్మలో శాంతిని అనుభవిస్తాడు. పాపకర్మలు చేసినపుడు అంతరాత్మలో వ్యధ కలుగుతుంది. ధార్మిక సంప్రదాయాలకు చెందిన కర్మకాండవల్ల మనసు పవిత్రం కావడానికి దోహదం కలుగుతుంది. కాని చెడు సంకల్పాలతో కూడిన మనస్సుతో ఏకర్మకాండ చేసినా స్వర్గం లభించదు. శంఖం ఊదడం, గంట వాయించడం మాత్రాన పూజ పూర్తికాదు. అజ్ఞానులు మాత్రమే పూజా, పురస్కారాలతో స్వర్గంలభిస్తుందని భావిస్తారు. నిజానికి అవి చాలా అల్పమైనసాధనలు మాత్రమే .కర్మకాండలు ధర్మం (మతం) కాదు. దయ, ప్రేమ, ఉదారత, సత్యపరాయణుత ధర్మము యొక్క అంగములు. ఆత్మకు సంతోషాన్ని కలిగించే ఆంతరిక సత్ప్రవృత్తులు పుణ్యకార్యములు. వాటి ద్వారా స్వర్గంలభించే అవకాశం వున్నది. అంధ విశ్వాసాల వలలోచిక్కుకోవటంవల్ల అంధత్వం కలుగుతుంది.

మన జీవితకాలంలో ఎక్కువ భాగం నిష్ప్రయోజనమైన కార్యకలాపాలతో గడచిపోతున్నది. అందులో మతపరమైన కర్మకాండలు కూడా ఒక భాగమే వీటివల్ల పరలోకంలో కించిత్తు గూడా ప్రయోజనం కలుగదు.

శుభకార్యాలలో ఆంతరిక ప్రసన్నత కలుగుతుంది. వీటి వల్ల పరలోకంలో స్వర్గప్రాప్తి కలుగుతుంది. పాపకర్మలవల్ల నరకానుభవం కలుగుతుంది. నరకంవిషయంలో మనకల్పనలు ఏవిధంగా వున్నాయో, స్వర్గాన్ని గురించి గూడా అంతే, ధర్మాత్ముడైన హిందువులకు వైకుంఠం, కైలాసం ఇంద్రలోకం, ముసల్మానుకు జన్నత్ లభిస్తాయి అని భావిస్తారు అవి ఎప్పటికప్పుడు దృష్టకోణాన్నిబట్టి మారుతుంటాయి. ఎవరి కల్పననుబట్టివారి అనుభవం ఉంటుంది. కాని ఆ కల్పనలే వారికి యధార్థంగా కనిపిస్తాయి స్వర్గసుఖం అనేది నియమితకాలంవరకే వుంటుంది. స్వర్గం యొక్క ఆనందం లభించ డంలో ప్రయోజనం. జీవుని ఆత్మిక యోగ్యత

అధిక చైతన్య భరితము , ఉత్సాహభరితము కావడం వల్ల భవిష్యజీవినంలో సూక్ష్మత పెరగటం.స్వర్గసుఖమునకు అధికారియైన వ్యక్తి యొక్క ఇంద్రియ లాలస ముందే శాంతి నొంది, వాటి మీద అజ్ఞానిరీతిని కాంక్ష ఉండదు. ఇంద్రియములకు,వాసనలకు బానిసయైన వానికి స్వర్గసుఖం లభించదు. మద్యపానము,వ్యభిచారము స్వర్గసుఖములనుకుంటే వాటికోసం యింతగా తపస్సు చేయవలసిన అవసరంలేదు.వాటిని డబ్బు ఖర్చుపెట్టి పొందవచ్చు, వాస్తవానికి స్వర్గసుఖం ఇంద్రియ సుఖం కాదు. అంతఃకరణ చతుష్టయం (మనో,బుద్ధి,చిత్త,అహంకారముల) యొక్క ఆనందం ఇంద్రియ సుఖాల తోపోలిస్తే అది చాలా ఉన్నతస్థితి. ఆధ్యాత్మ తత్వ వేత్తలకు ఆత్మయందు అనంతశక్తి ఉన్నట్లు తెలును. ఈశ్వరుని అంశ ఎన్నడూ శక్తిహీనం కాజాలదు. కోరినంతనే స్వర్గ,నరకములను సృజించి,అనుభవించడంలో ఆశ్చర్యం,అవిశ్వాసం కలుగనవసరం లేదు. ఈశ్వరుడు తన ఇచ్ఛతో '' ఏ కోహం బహుశ్యామ '' తానొక్కడు బహుళమై దృశ్యప్రపంచ రూపంలో ప్రకటితం కావడం జరిగింది. ఆత్మతన ఇచ్ఛానుసారము,జాగృత్, స్వప్న,సుషుప్త్య వ్యవస్థలను నిర్మించి ఇచ్ఛాను సారంగానే,స్వర్గ నరకములను సృజించి,స్వయంగా బంధములలో బంధించుకొని, ఇచ్ఛానుసారంగానే బంధవిముక్తంకావటం జరుగుతున్నది. ఇదంతా నిజశక్తి యొక్క అంతర్గత విషయమే.

## పునర్జన్మకు ఏర్పాట్లు

పరలోకంలో నివసించేకాలంలో మొదటిభాగం విశ్రాంతి రెండవ భాగం స్వర్గ నరకానుభవం. మూడవ భాగం పునర్జన్మకు తయారుకావడం. స్వర్గ-నరకములను అనుభవించిన తర్వాత భవిష్య జన్మకోసం జీవునకు విశేషమైన ప్రోత్సాహం లభిస్తుంది. నరకమునను భవించిన జీవికి సాధారణ పాపములు దాదాపుగా నశించిపోతాయి అలవాట్లుమిగిలి పోతాయి.

ఈఅలవాట్లను ఆధ్యాత్మిక పరిభాషలో సంస్కారాలంటారు. ఈ సంస్కారములను జ్ఞానపూర్వకంగా గుర్తించి, వాటినివదలటానికి తీవ్ర ప్రయత్నం చేస్తేగాని అవి వదలవు. బంధవములకు కారణం ఈసంస్కారము.జీవుడు స్వతంత్రు డు.అతడుతన యిచ్ఛానుసారమే సంస్కారములను సృజించుకొని,అందుబంధితుడవుతాడు. ఇది మాయ తప్పితే వేరేది కాదు.అజ్ఞానమునకు యిది పర్యాయపదము మాత్రమే.తాను సృజించుకున్న అజ్ఞానమనే బంధంలో తానే బంధితుడై దుఃఖించటం విచిత్రమైన విషయం. ఈ జంజాటాన్ని మాయ అనేపేరుతో పిలుస్తారు.

శుభా శుభ కర్మ ఫలములను అనుభవించిన తరువాత గూడా పూర్వసంస్కారాలు వదలవు. జూదగాడు సర్వస్వం కోల్పోయినా, జూదంమీద భ్రాంతి వదలడు. త్రాగుబోతు సర్వంకోల్పోయినా మద్యపానం మీద ఆసక్తి పోదు. అదే విధంగా పాత అలవాట్లు ప్రకారం జీవుడు పునర్జన్మ మీద భ్రాంతి వదలడు. ఈమధ్యమశ్రేణికి చెందిన వ్యక్తి సాధారణంగా పునర్జన్మ యొక్కస్థితిపై ఆకర్షితుడవుతాడు.ఉదాహరణకు ఒక వ్యక్తి పూర్వజన్మలో జీవితకాలమంతా వ్యవసాయంచేసినప్పుడు, అతని సంస్కారా లు వ్యవసాయానికి సంబంధించి ఉంటాయి. అందువల్ల మరుజన్మలో గూడా వ్యాపారం చేయటం కంటే వ్యవసాయం చేయడానికే యిష్టపడతాడు. ఏదో అదృశ్యశక్తి పునర్జన్మను ప్రోత్సహిస్తుందని పొరపాటు పడవద్దు.జీవుడు స్వయంగానే తన యిచ్ఛానుసారంగానే సంస్కారములకు వశీభూతుడై పునర్జన్మను గ్రహిస్తాడు. ఆకాశంలో ఎగిరే గ్రద్ద తీక్షణ దృష్టితో భూమిపై గల మృతపశువులకై అన్వేషించినట్లు,జీవి ఆకాశంలో సంచరిస్తూ,తన అభిరుచికి తగిన వాతావరణాన్ని అన్వేషిస్తాడు. చిన్న పిల్లవాడు రాజభవనంలో కన్న తన చిన్న పూరింటిలో ఉండటానికి యిష్టపడినట్లే, జీవి తన పూర్వజన్మ కు సంబంధించిన పరిసరాలలోనే తిరిగి జన్మించడానికియిష్టపడతాడు

దానికి కారణం అతనిలో భాషకు ,వేషానికి ,భావాలకు సంబంధించిన పూర్వసం స్కారాలు. ఇటలీవాడు భారతదేశంలోను, టర్కీలోను జన్మించ డానికి ఉత్సాహం చూపడు. దీనికివిరుద్ధంగా జరిగేది అరుదుగా ఉంటుంది.

జీవుడు ఏకుటుంబంలో జన్మించాలని కోరు కుంటాడో, ఆవరిసరాలలోనే అవకాశం దొరికే వరకూ తారట్లాడతాడు. ఆకుటుంబంలో ఒక మహిళ గర్భధారణచేస్తే ,అందులో తన శక్తిని ప్రవేశపెడతాడు నవమాసములు గర్భంలో ఉండి భూమి మీదకు వస్తాడు. కొంతమంది తత్వవేత్తల అభిప్రాయం ప్రకారం జీవుడు శిశువు జన్మించే ముందు మాత్రమే గర్భంలో ప్రవేశిస్తాడు.కాని మన మతం ప్రకారం,సంభోగసమయంలో రజో, వీర్యసమ్మేళనంతో గర్భోత్పత్తి జరిగిన క్షణం లోనే జీవుడు అందులో ప్రవేశించి నవమాసాలు గడుపుతాడు.గర్భంలో నివసించేటప్పుడు శిశువు చాలా కష్టాలు పడతాడనేది నిజంకాదు.మస్తిష్కము, ఇంద్రియములు పూర్తిగా వికసించే వరకూ జీవుడు విశేషంగా బంధితుడు కాడు. తల్లి గర్భంలో పక్షి గూటిని ఏర్పాటు చేసుకున్నట్లు, గూడు ఏర్పాటుచేసుకుని, ఇచ్ఛానుసారం పక్షివలె పరిభ్రమిస్తూనే ఉంటాడు.శిశువు జన్మించటానికి కొద్దికాలం ముందు మాత్రమే తన స్వాతంత్రాన్నికోల్పోతాడు.అప్పుడు బయటకు రావటానికి ప్రయత్నిస్తాడు,అదే ప్రసవ కాలం కొందరు జీవులు పూర్వం తాను గడిపిన కుటుంబంలోనే తిరిగి జన్మించాలని కోరుకుంటారు . దానికి తగిన సమయం కొరకు వేచి ఉండాలి. అందుకుఅవకాశం దొరకకపోవచ్చు. ఆ స్త్రీ గర్భదా రణచేసే అవకాశం లేకపోవచ్చు. ఒక్కొక్కప్పుడు ఇద్దరు జీవులు ఒకేస్థానం కోసం పోటీపడవచ్చు. ఒకప్పుడు ఒక జీవి ఒక తల్లి గర్భంలో జన్మించడానికి చాలాకాలం ప్రతీక్షించి, పరలోకవాస సమయం పూర్తి కావడంతో, మరొక చోట జన్మించవచ్చు. అటువంటప్పుడు ఆ జీవి తగిన

వాతావరణాన్ని పొందలేకపోవచ్చు.

శిశువు యొక్క శరీరము, అవయవములు జీవుని ఇచ్ఛానుసారం ఏర్పడవు. తల్లిదండ్రుల రజోవీర్యములు, జీవుని యిచ్ఛ అన్నీ కలసి ఏర్పడతాయి. కుమ్మరివాడు, మట్టి ఈరెంటిలో ఏ ఒక దానిలోదోషం ఉన్నా సరియైన ఫలితం కలుగదు. తల్లి దండ్రుల రజోవీర్యములను మట్టితో పోల్చవచ్చు, కుమ్మరిపాత్ర ను జీవుడు నిర్వహిస్తాడు. అనుభవం లేని కుమ్మరి, ఎంత మంచి మట్టితో చేసినా, అతడు తయారు చేసిన కుండ ఎందుకూ పనికిరాదు, కుమ్మరి ఎంతటి అనుభవం కలవాడైనా మట్టిమంచిది కాకపోతే ప్రయోజనం లేదు. జీవుడు ఉత్తమ సంస్కారాలు కలవాడైతే, ఆసంస్కారాలు రజో వీర్యాల పైబడి భౌతిక సంస్కారాలపై ఉత్తమమైనప్రభావంతో, సంస్కారం లభిస్తుంది. కుసంస్కారాలను కలిగిన జీవుడు ఉత్తమ రజో వీర్యాలను గూడా కలుషితం చేయవచ్చు. తల్లిదండ్రుల సంస్కారాలు సంపూర్ణంగా శిశువు మీద పడతాయి. తల్లిదండ్రుల భావనల యొక్క ప్రభావం గర్భంలోని శిశువుపై హెచ్చు గా ఉంటుంది. జీవుడు ఉన్నత శ్రేణికి చెంది నవాడు కాకపోతే అవిఅతని శారీరక సంస్కారక్షేత్రం పైనగూడా గొప్పప్రభావాన్ని చూపుతాయి. వ్యభిచార ఫలితంగా కలిగిన బిడ్డలు దుర్మార్గులు కావడం మనంచూస్తూనే ఉన్నాము. దానికి కారణం గర్భధారణ సమయంలో తల్లిదండ్రుల అంతరాత్మ వారు చేసే పాపకర్మ కారణంగా వ్యగ్రమై(వ్యాకులమై) ఉంటుంది. అది సంస్కార రూపంలో శిశువు పైన ముద్రించబడుతుంది.

కొందరు జీవులు చెడు అలవాట్లకు బానిసలై ఉంటారు. వారు ఇంద్రియాలను తరచుగా దురుపయోగం చేసి ఉంటారు. వారు నరకానుభవం ఎంతగా పొంది ఉన్నప్పటికీ, దండనను విస్మరిస్తారేకాని, అలవాట్లను మరచిపోరు. అందువలన వారు ఇంద్రియముల లోపంతో జన్మిస్తారు.

మద్య ప్రాంతమంత్రి మి.ఖైర్ అయిదు సంవత్సరాలు కాంగ్రెసు సభ్యత్వం నుండి బహిష్కరింపబడినట్లుగా, తుపాకీని దుర్వినియోగం చేస్తేలైసెన్సుని లాక్కోబడినట్లుగా అదృశ్యశక్తి ఈజీవుడు తిరిగి ఇంద్రియాలను దురుపయోగం చేసే అవకాశం లేకుండా ఆఇంద్రియాలనే లోపింపజేస్తుంది. జన్మచేతనే మూగవారు చెవిటివారు, గ్రుడ్డివారు, అంగవికలురు, నపుంసకులు వీరందరు పూర్వజన్మలో ఆ అవయవాలను దురుపయోగం చేసినవారు. కాని వారి జీవాత్మ గూడా జాగృతం కావచ్చు. అంధకారం నుండి ప్రకాశం వంకకు ప్రయాణం చేయవచ్చు. కొందరు అతి దుర్మార్గులు జీవితకాలమంతా అవయవాలనుదురుపయోగం చస్తూనే వుంటారు. వారుజడములగాజన్మిస్తారు. ఏ వృక్షంగానో జన్మించి చేతనలో అధికభాగాన్ని పోగొట్టుకుంటారు. భగవంతుడు దయామయుడు. ఈవిధంగా వారిని జడ జాతులుగా జన్మింపచేసి వారు చెడుఅలవాట్లను దూరము చేసుకుని అవకాశము పొందేటట్లు చేస్తాడు. పశ్చాత్తాపముతో, వారు చెడు అలవాట్లను కడిగి వేసుకున్న తరువాత వారి ఉన్నతి తిరిగి ప్రారంభమవుతుంది. వృక్షముల అనంతరం, క్రిమి కీటకాదులు పశు పక్ష్యాదులుగా జన్మలను పొందుతూ, క్రమంగా అధికజ్ఞానంతో జన్మిస్తారు. ఏకకణ జీవియైన అమీబా నుండి మనిషి ఆవిర్భవిస్తాడన్న డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని మనం కాదనటంలేదు. హిందూధర్మ శాస్త్రాల ప్రకారం 84 లక్షల జీవరాసులున్నాయి. సైన్సు ప్రకారం ఈ సంఖ్య ఇంకా ఎక్కువే. కాని ఇంద్రియాలను తరుచుగా దురుపయోగం చేసిన వారు జడ జన్మలను పొందటం ఖాయం. అక్కడ నుండి ఎదిగి తిరిగి మనుష్య జన్మను పొందటానికి వేల, లక్షల శరీరాలలో తిరిగి, తిరిగిజన్మిస్తూ ఉండవలసిందే. ఒకే రకంగా జీవిగా ఒకటికన్న ఎక్కువ సార్లు గడపవలసిన అవసరంగూడా రావచ్చు. పరీక్షలో తప్పినవిద్యార్థి అదే తరగతిని రెండవసారి చదవాలి గదా!

అత్యంత దుర్మార్గులుగా తమ క్రియాశీలతను పూర్తిగా పతనోన్ముఖం చేసుకున్నవారికే జడజన్మ సంప్రాప్తంకావచ్చు. సామాన్యమైన పాప పుణ్యాలను చేసేవారు తిరిగి మనుష్యులు గానే జన్మిస్తారు. కొన్ని లక్షల యోనులలో పరిభ్రమించి మానవజన్మ పొందినవారు తిరిగి జడయోనుల లో జన్మించి మనుష్యులు కావడానికి కోట్లాది సంవత్సరాలు గడపడం సముచితం కాదుగదా! అందువలన మనుష్యుడు తన దృష్టిని ఎల్లప్పుడూ పరమపదం వైపునకే సారించడం మంచిది.

## భూత ప్రేతములు

మరణించిన తరువాత మనుష్యుడు భూతంగా మారుతాడని చాలా మంది అనుకుంటారు.అది వాస్తవం కాదు.చాలా మందికి మోక్ష ప్రాప్తి కలుగుతుంది.కొంత మందికి స్వర్గప్రాప్తి కలుగుతుంది. కొందరు మధు నిద్రలోనికి జారుకొని విశ్రాంతి పొందుతారు. చాలా కొద్ది మంది మాత్రమే భూతములుగా మారతారు. ఆర్య గ్రంధాలలో ప్రేత శబ్దము నిద్రాసూచకముగా పరిగణింపబడినది. ఇది పాప యోనిగా గ్రహింపబడినది మూడు వాసనల యొక్క ఉగ్రతల కారణంగా జీవుడు పరలోకయాత్ర యొక్క స్వాభావిక శృంఖలను వదలి ముందుకు నడవడానికి బదులుగా వెనుకకు పోవడము ప్రారంభిస్తాడు. సూక్ష్మలోకాలలో విశ్రాంతి తీసుకొని,చేసిన కర్మములకు ఫలితం అనుభవిస్తూ నూతన జన్మ తీసుకోవడానికి బదులుగా వెనుకటి జన్మ వైపునకు నడుస్తాడు. పూర్వజన్మ లేదా ఎవరోఒక ప్రియతమ వ్యక్తి మీద అత్యధికమైన మోహంతో కొంత ఈర్ష్యాద్వేషములలో అనురక్తుడై మృతాత్మ అటు ,ఇటు తిరుగుతుంది దాని లోపల గల ప్రేరణలమూలంగా హిత బోధలు వినిపించవు. జీవితమంతా గల అనుభవాలు, కర్మల యొక్క భారము మృతాత్మను ప్రశాంతంగా వుండనీయవు. రాగ, ద్వేషములు,

శరీరముపైగల లోభము చాలా దుఃఖాన్ని కలిగిస్తాయి. అంతే కాకుండా స్థూల లోకంతో ఎక్కువ సంబంధం పెట్టుకోవడం వల్ల ఇంద్రియాలలో గూడా స్థూలత్వం అధికముగా వుంటుంది అందువల్ల భోగపదార్థాలమీద మోహం ఎక్కువగా వుంటుంది. వీటన్నిటి కలగలువు వల్ల మృతాత్మ మరింత శాంతి రహితంగా వుంటుంది. వ్యాకులంగా, బాధతో, ఆతురతతో, దుఃఖంతో అటూ ఇటూ తిరుగుతూ వుంటుంది.

పలానా చోట దయ్యాలు నివసిస్తున్నాయి అని మనం వింటుంటాము. వాటి వల్ల రోగాలు వస్తున్నాయని, రాళ్ళు విసురుతున్నాయని, ఎన్నో ఉపద్రవాలు కలిగిస్తున్నాయని అనుకుంటారు. సహాయము చేయటం కన్నా అవి హానినే ఎక్కువగా కలిగిస్తాయని ప్రతీతి . ఇందువల్ల భూత ప్రేతాలకు ఉద్వేగం ఎక్కువగా వుంటుందని మనకు అర్థమవుతుంది. ఇంద్రియ వాంఛలు,మోహం అనేసంకెలలమూలంగానే వాటికి ఈ దుర్గతి కలుగుతుంది. షడ్రసోపేతమైన భోజనం పైన, మాదకద్రవ్యాల పైన, డాన్సులపైన , వ్యభిచారిణుల పైన వాంఛ విపరీతంగా, వుండటం వల్ల , చెడుఅలవాట్లకు బానిస కావడంతో మరణానంతరం కూడా వాంఛలు నశించకపోవడంతో, ఈఅలవాట్లు గల యితరులను పట్టుకొని, వారి ద్వారా తమ వాంఛలు తీర్చుకుంటాయి

భూతముల యొక్క వాంఛలు అతి నీచమైన శ్రేణికిచెంది వుంటాయి.అందువల్ల అవి వేశ్య గృహాల చుట్టూ మదిరాలయాలచుట్టూ, జుగుప్సాకరమైన ఇతర ప్రదేశాల చుట్టూ తిరుగుతుంటాయి. ఈ ప్రదేశాలకు తరచుగా వచ్చే వారిని ఆశ్రయించి ఈ భూతాలు పట్టుకుని ఆడిస్తాయి. అటు వంటి వారికి ఈ దయ్యం పట్టుకున్న సంగతి తెలియక పోవచ్చు,కాని వారు దురలవాట్లకు మరింత బానిసలవుతారు. జుగుప్సాకరమైన ప్రదేశాలకు వెళ్ళినపుడు వారిలో ఉత్తేజం కలుగుతుంది.

భూతప్రేతాలు ఉన్నప్పటికి వాటి సంఖ్య చాలా తక్కువ. దానికి కారణము భూతజన్మ అస్వాభా వికమైనది. అది నియమిత ప్రకారముగాక, మృతుని మానసిక నిగ్రహము కారణంగా కలుగుతుంది. అప్పుడప్పుడు ఎవరో ఒకరి మీద ప్రభావం చూపించటం ఉన్నా అది అరుదుగా వుంటుంది. సాధారణంగా భూతప్రేతాలు జనసామాన్యానికి దూరంగా ఏకాంత స్థలాలలో వేదన ననుభవిస్తూ ఉంటాయి, బాధలలో ఉండటంవల్ల అవి కోలాహలానికే దూరంగా ఉంటాయి. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే అవి యితరులకు కనిపించటం, పట్టుకోటం జరుగుతుంది. ఇంతకూ, ఈ భూత, ప్రేతాలను గురించి యింతగా చర్చించడం ఎందుకు? భూత ప్రేతాల ఉనికి కన్న వాటి గురించి భ్రమ ఎక్కువ. శంకయే దయ్యం, మనస్సే భూతం అని నానుడి ఉన్నది. దయ్యం పట్టిందన్న భ్రమలో వున్నవారికి ప్రతిదీ దయ్యంగానే కనిపిస్తుంది. మనస్సు లో దయ్యాలను గురించిన ఆలోచన పెరిగిన కొద్దీ, పొట్టలో ఎలుకల కోలాహలం పెరుగుతుంది. దయ్యాల కథలు చదవడం లేక వినడంతో ఆ రాత్రి కలలో దయ్యాలు వచ్చి ఛాతీ మీద కూర్చుంటాయి. ఒకసారి ఇద్దరు మనుష్యులు పందెం వేసుకున్నారు .రాత్రి శ్మశానంలో 12గంటలు గడిపితే 50 రూపాయలు పందెం. ఒకడు రాత్రి శ్మశానంలో నిద్రకు పోయాడు. గాఢాంధకారం.తొందరలో అతని చొక్కాకు మేకు పట్టుకోవడం వల్ల దయ్యం పట్టుకున్నట్లు భ్రాంతి కలిగింది గట్టిగా కేకలు పెట్టి మూర్ఛపోయాడు.తరువాత చనిపోయాడు. ఈవిధంగా అనేక సార్లు దయ్యం పట్టిందనే భ్రమ వల్ల ప్రాణాలు కోల్పోవటం జరుగుతున్నది. దానికి మనస్సు గట్టి పరచు కోవడమే నివారణ మార్గం కొన్ని అశిక్షిత జాతులలో ఈదయ్యాల భ్రమ ఎక్కువ. సుశిక్షితపరివారాలలో భూత, ప్రేత బాధలు తక్కువగా వుంటాయి.

మృతాత్మలు కనిపించాలంటే, యితరులకు తమ స్వరూపం చూపాలనుకుంటే, అవి ఎవరికి కనిపించాలనుకుంటాయో, వారి శరీరాలనుండి నిర్మాణసామగ్రిని సేకరించి, ప్రత్యక్షమవుతాయి. స్థూల పరమాణువులను అవి ఇతరులనుండి గ్రహింపగలవు. అటువంటి సమయంలో డాక్టరు పరీక్షచేస్తే శరీరం తేలికైనట్లు తెలుస్తుంది. శరీర ఉష్ణోగ్రత, రక్తపోటు తగ్గుతుంది. జీర్ణశక్తి మందగిస్తుంది. భూత వైద్యులకు, మాంత్రికులకు భూత ప్రేతాలతో సంబంధం హాని కలిగించక పోవచ్చుగాని, సామాన్యులకు భూత ప్రేతాలతో పరిచయం చాలా ప్రమాదకరంగా పరిణమిస్తుంది.

భగవంతుని కృప వల్ల మనుష్యులను చూస్తే భూత ప్రేతాలకు, వాటిని చూస్తే మనుష్య లకు భయం కలుగుతుంది కాబట్టి గాని, లేకపోతే భూత ప్రేతాలు ప్రతి యింటిలోను ఎలుకలవలె, పక్షులవలె, చీమలవలె మనుష్యులతో సహజీవనం చేసేవిగదా ! దానివల్ల చనిపోయినవారికి, బ్రతికి వున్నవారికి గూడా, ప్రగతి, వికాసం పూర్తిగా కుంటుపడిపోయేవి. మనిషి ప్రాపంచిక మాయా బంధనా లకు పూర్తిగా వశం గాక, తన కర్తవ్యపాలన చేస్తూ ఉన్నత దిశకు పయనించాలని భగవంతుని కోరిక. ఒక కాలు ముందడుగు వేస్తే రెండవ కాలు వెంటవస్తుంది. మనం వెనుకకుగాక ముందుకు నడుస్తాము. భూతాలకు కాళ్ళు వెనుకకు తిరిగి వుంటాయి. అంటే అర్థం అవి భవిష్యత్తుని గురించి గాక భూతకాల సంఘటనలనే అంటిపెట్టుకుంటాయి. పూర్వసంబంధాల మాయాజాలంలో కొట్టుమిట్టాడతాయి. ఒక్కొక్కప్పుడు మనుష్యుని శారీరక విద్యుత్తు యొక్క పరమాణువులు కొన్ని ఏకమై స్వతంత్ర ప్రతిభ రూపొందుతాయి. మనం నివసించే పరిసరాలలో నివసించే వారిని గురించి మనకు ఎక్కువగా అవగాహన ఉంటుంది. దానికి కారణం అక్కడ నివసించే వారి మానవీయ తేజస్సు

వాతావరణంలో కలసి ఉంటుంది. మానసిక నేత్రం దాన్ని గ్రహించ గలుగుతుంది. ఒక ప్రదేశంలో ఏదైనా భయంకర సంఘటన జరిగితే, దాని ప్రభావము ఆ ప్రదేశములోని వాతావరణములో కలిసి ఉంటుంది గృహదహనం, భ్రూణహత్య మొదలైన సంఘటనలు జరిగినచోట్ల అక్కడి ఇటుకలు, రాళ్ళు గూడా మూగవేదన పొందుతుంటాయి, బాధింపబడిన ప్రాణి యొక్క ఆక్రందనలు సాకారమై, అక్కడ నివశించేవారికి స్వప్నంలో దర్శనమిచ్చి భయపెడతాయి. కొన్ని యిళ్ళు అందువలనే దెయ్యాల కొంపలుగా పేరుతెచ్చుకుంటాయి. అక్కడ కాపురం పెట్టిన వారికి దయ్యాలు దర్శనమిస్తూ ఉంటాయి. అటువంటి చోట్ల ఎవ్వరివో అత్యంత ఈర్ష్య, ద్వేషం, దుఃఖం, క్రోధం, మమతలయొక్క సాకారప్రతిమలు ప్రత్యక్షమవుతాయేగాని, అసలు భూత, ప్రేతాలు కోలాహలానికి దూరంగా, ఏకాంత స్థలాలలో నివసించడానికి మాత్రమే యిష్టపడతాయి.

చిన్న తరగతికి చెందిన భూతాలు కేవలం మానసికమైన ఆందోళనను కలిగిస్తాయి. భయపెట్టడం, రోగం కలిగించటం చేస్తాయి. స్వల్పశక్తి కలిగినవి కావడం వల్ల అవి కనిపించలేవు. పెద్దగా ప్రమాదం కలిగించవు. చిన్న పిల్లలకు మాత్రం యివి హాని కలిగించవచ్చు. దుర్వాసనల బాహుళ్యం వలన ఇతరులను చెడు కలిగించవచ్చు గాని మంచి కలిగించవు. మధ్యమ శ్రేణికి చెందిన భూతాలుబలము, దాహముఎక్కువగా కలిగి ఉంటాయి అవి రకరకాల ఆకారాలుదరించి ప్రత్యక్షంకాగలవు. వస్తువులనుఅటూ, ఇటూమార్చగలవు ఇతరుల శరీరాల మీద ఆవహించి తమ కోర్కెలను తీర్చుకోగలవు. పిచ్చి వారిని రోగగ్రస్తులను చేయగలవు. ఉన్నత శ్రేణికి చెందిన బ్రహ్మరాక్షసులు భేతాళురు, పితరులు కొంత సహాయం కూడా చేయగలవు. అవి చిన్న భూతాల అల్లరిని అరికట్టగలవు వర్తమాన భూతకాలములసంబంధించిన రహస్య సంఘటనలనువివరించగలవుకానిఅవి కొన్ని అబద్దాలు కావచ్చు వాటికి

కూడా ఆధ్యాత్మిక బలం లేనందున కాని- వరదానాలిచ్చే శక్తి లేదు

మానవ శరీరంలో ప్రతి కణమూ స్వతంత్రంగా సృష్టి రచన చేసే శక్తి కలిగి వుంటుంది. విశేషమైన మనోబలంతో కూడినప్పుడు ఆ కణాలు వికసించి క్రమంగా శక్తివంతం కావచ్చు. వేలాది సంవత్సరాలనుండి శ్మశానాలుగా వున్న ప్రదేశాలలో భూత, ప్రేతాల పరిచయం కలుగవచ్చు. వాటికి సంబంధించిన " ఆత్మలు " అప్పటికి అనేక పునర్జన్మలు పొంది వుండవచ్చు. ఆ పూర్వజన్మల సంస్కారాలు, కణములు, భావనలు . చిత్ర పటాల వలె వాటిపై ముద్రలు పడి వుంటాయి. కాని అవి నిర్జన ప్రదేశాలలో , కాపురం చేయని యిండ్లలో మాత్రమే వుంటాయి. జనావాసం ఉన్నచోట్ల, మనుష్యుల ప్రభావం వల్ల వేడి వల్ల అవి నశిస్తాయి.

కొద్ది మంది తేజస్సులైన తపస్సుల కాని , వరదానాలు స్వతంత్రరూపం దాల్చి బ్రతికివున్న మనుష్యులవలె మంచి చెడులను కలిగించగలవు. శంకరుని ఆగ్రహం వలన వీరభద్రులుద్భవించారు. దుర్వాసుని కోపం వల్ల అతని జట నుండి ఒక రాక్షసి ఉద్భవించి , అంబరీషుని వెనుక పడింది. ఈ విధంగానే మానవ పుత్రులు కూడా రూపాన్ని పొందగలరు. కొందరి శుభకామనమూర్తిధరించినదుష్టశక్తు లను చీల్చి చెండాడగలరు. వరదానము ఆశీర్వాదము, శుభకామనలు రూపాలు ధరించి కంటికి కనిపించకపోయినా, దేవతలవలెవెంటవుండి, దృశ్యాదృశ్య రూపాలతో ఆపదల నుండి రక్షించి వెన్నుకాయగలవు. ఎన్నోసార్లు ప్రమాదంనుండి రక్షింపబడిన సంఘటనలు మనకు కనిపిస్తాయి. ఈవిధంగా ఇతరుల మనో వికారములు భూతముల వలె ,సాకార,నిరాకార రూపములలో పరిచయం కలుగజేయవచ్చు.

ఈవిధంగా ఎన్నో రకాల భూత పిశాచాలు ప్రపంచమంతటా నిండియున్నాయి. అదృశ్య లోకాలలో మరెన్నో వైరవ్య శక్తులు

వెలుగొందుతున్నాయి. కారణం లేకుండా అవి మనజోలికి రావు. మన మానసిక వికారాలే మనను భూతాలవద్దకు ఈడ్చుకు పోతాయి. భయము, భ్రమ ,సందేహము, ఆత్మ,బలహీనత, దుర్గుణాలు మొదలైనవి మనలో వుంటే భూతాలు మన నెత్తికెక్కుతాయి. మన ఆత్మ బలహీనంగా లేకుంటే, పాపాలు చేయకుండా భయపడకుండా వుంటే, శంకలు లేకుంటే, భూతాలు మనని ఏమీ చేయలేవు.

## మృత్యువుకు సంసిద్ధం

పుట్టినది గిట్టక మానదు. మనమందరం మృత్యువు ఒడిలోనికి ఎప్పుడో ఒకప్పుడు చేరుకోవలసిందే. ఆమహా ప్రస్థానానికి యిప్పటి నుండే తయారుగా ఉంటే మరణ సమయములో భయము ,దుఃఖము ఉండవు. అలా కాకుండా మరణానికి ఇంకా చాలా సమయం ఉన్నది, యిప్పుడప్పుడే రాదు, అప్పటి సంగతి అప్పుడే చూసుకోవచ్చు''.అని సమస్యలు వాయిదా వేస్తూ గడిపేస్తే, మరణం గొప్ప దుఃఖాన్ని కలిగిస్తుంది .ఒక గొప్ప ప్రయోజనం కొరకు మానవజన్మ లభించింది. లక్షల, కోట్ల జీవరాసుల రూపంలో పుట్టి గిట్టి ఎంతో సమయం గడిపి, ఎంతో శ్రమ పడిన తరువాత ఈ మనుష్య జన్మ అనే అమూల్యమైన అవకాశాన్ని నిరుప యోగంగా, వ్యర్థంచేసుకోవటం కన్నా మూర్ఖత్వం మరేదైనా ఉంటుందా? భగవంతుని సాక్షాత్కారాన్ని చేసుకొని! పరమపదం పొందాలనేది మన జీవిత పరమార్థం. కాని ఎంతమంది ఈ విధంగా ఆలోచిస్తున్నారు. కొందరు తృష్ణ నుండి విముక్తి పొందలేరు. కొంతమంది ఇంద్రియ భోగాలను అనుభవించడంలో నిమగ్నులై ఉన్నారు. కొందరు భ్రమ అనే మాయాజాలంలో చిక్కుకొని ఉన్నారు. అందువల్ల వచ్చిన స్వర్ణావకాశాన్ని చేతులారా చేజార్చుకుంటున్నారు. మృత్యువు మన శిరస్సు పైన నిరంతరం నాట్యం చేస్తున్నది. ఏ క్షణంలో మనను కాటు వేస్తుందో ఎవరెరుగుదురు? అటువంటప్పుడు అచేతనంగా

పడి ఉండటం భావ్యమేనా? ఇంతకు ముందు విస్మరించినా, యిప్పుడు మెలకువగా ఉండక తప్పదు. జీవితం అంటే ఏమిటి? మన పరిస్థితి ఏమిటి? ప్రపంచం అంటే ఏమిటి? మన ఆశయాలు ఏమిటి? తిండి కన్నా గూడా ఈ ప్రశ్నలకు జవాబులు పొందటం.ముఖ్యం నిరంతరం ఈ ప్రశ్నలకు జవాబులు అన్వేషిస్తూనే ఉండాలి. మృత్యువు కొరకు సంసిద్ధిని పొందగలగాలి. రేపు చేయవలసిన పనిని గురించి యిప్పుడే ఆలోచించడం ప్రారంభించాలి. మన మృత్యువు ఎప్పుడో సరిగా తెలియదు. దానికి తయారీ ఇప్పుడే ప్రారంభించాలి.

అనాసక్త కర్మయోగం యొక్క తత్వజ్ఞానాన్ని తెలుసుకోడం, అర్థం చేసుకోడం మృత్యువుకై తయారీలో అత్యుతమ మైనది. మాయ యొక్క బంధాలలో మనం పూర్తిగా చిక్కుపడి ఉన్నాము. అందులోనే తన్మయత్వము చెంది ఉన్నాము. ''నేనెవరిని '' (ఆత్మదర్శనం) అన్న గురుదేవుల రచనను చదివి, అందులో పేర్కొనబడిన సాధనలను ప్రతినిత్యం చేస్తూ ఉండాలి.''నేను అవినాశిని,నిర్వికారుడను, సచ్చిదానందమైన ఆత్మను, ప్రపంచము ఒకక్రీడారంగము, నాసంపత్తి కాదు'' అన్న సత్యములు నిరంతరం మన ఆలోచనలలో నిండి ఉండాలి.అప్పుడే మన జ్ఞాన నేత్రము తెరచుకుంటుంది. భార్య, బిడ్డలు, కుటుంబసభ్యులు వీరందర్ని ప్రేమ పూర్వకంగా చూసుకోవలసిందే.కాని వారు మన సంపత్తి కారు. సంపదను ఆర్జించవలసిందే.కాని సత్ప్రయోజనాలకు ఉపయోగించాలి, తేనేటీగలవలె కూడబెట్టటానికి కాదు. అందరు సంసారులవలెనే పైకి కనిపించాలి కాని మన ఆలోచనలు వేరుగా ఉండాలి.

ప్రాపంచిక వస్తువులు మన సంపద కాదు. ఇతర ఆత్మలు మనకు బానిసలు కాదు.అంతా మనదే. అంతా మనది కాది. నీవు,నేను,అనవన్ను.

గాని, నీది , నాది అనరాదు. మాయ అంతా ఈ ముడి పైనే ఆధారపడి ఉంటుంది.యోగసారమంతా ఈ చిక్కుముడి విప్పుకోవటానికే. మన అహంభావం సంకుచిత్వం వల్లనే, పాపకర్మ చేస్తున్నాం. మనం మన మహత్వాన్ని పెంచుకోవాలి, ఇతరులను మనతో సమానంగా చూచుకోవాలి. పరాయి అనే పదం పనికిరాదు. ఈ సమభావన, ఆప్యాయత అన్నిటి కంటే గొప్పది. తల్లి ప్రేమ వంటిది, మన దృష్టి దొంగల వలె ఇతరుల ఆస్తులపై పడ గూడదు. అందరు జీవులలో భగవంతుడున్నాడు. వారి పూజకు మన హృదయాలను సుసజ్జితం చేయాలి. భార్యను బానిస వలె గాక దేవతవలె చూడాలి. పుత్రులను వినాయకుల వలె భావించాలి. కుటుంబ సభ్యుల యడ మన బాధ్యతలను సంపూర్ణంగా నిర్వర్తించాలి. మోహం పనికిరాదు. ప్రపంచంలో సమస్త దుఃఖములకు మూలకారణం మోహం. వెండి, బంగారాలు నీవి కావు. అవి ప్రకృతికి సంబంధించినవి. నీవు భార్యగా భావిస్తున్న స్త్రీ ఎన్నో జన్మలలో నాకు తల్లిగా వుండి వుండవచ్చు. ఆత్మలు స్వతంత్రములు . ఎవరు ఎవరికీ బానిసలు కారు. అజ్ఞానులు మాత్రమే ఈమె నా భార్య , ఇది నా సంపత్తి అని భావిస్తారు. జ్ఞానులు తత్వ వేత్తలు మరో విధంగా ఆలోచిస్తారు. ఓఅజ్ఞాన బాలకులారా: విశ్వము యొక్క కణకణమూ బహు దృతగతితో నాట్యం చేస్తున్నది. ఎ ఒక్క వస్తువు స్థిరంగా లేదు. నీరు ప్రవహిస్తుంది. గాలి వీస్తూ వుంటుంది. భూమి తిరుగుతూ ఉంటుంది., నీ శరీరంలో గూడా ప్రతి కణము నశించి, తిరిగి కొత్తది ఉత్పన్నమవుతూ వుంటుంది. వీటిలో ఏ ఒక్క దాని మీదా నీకు అధికారం లేదు. ప్రవహిస్తున్న నదిని చూచి ఆనందిస్తే ఆనందించు. ఆపటానికి ప్రయత్నించి ఆపలేవు.

దుఃఖము ఆపదలు, బాధలు, వీటికి కారణం అజ్ఞానం. మృత్యు సమయంలో దుఃఖించడం, నరకజ్వాలలో మండిపోవడం,

భూతప్రేతములుగా సంచరించడం, జననమరణలంపటంలో చిక్కుకోవడం, వీటన్నిటికి కారణం కేవలం అజ్ఞానం. చదువరు లారా: అంధకారం నుండి ప్రకాశం దిశకు నడవండి. మృత్యువు నుండి అమృతత్వదిశకు పయనించండి. ఈశ్వరుడు ప్రేమ స్వరూపుడు. ప్రేమను ఉపాసించండి. స్వర్గాన్ని ధనంతో కొనుగోలు చేయలేరు. విలాసాలతో ముక్తిని పొందలేరు. కర్మకాండ, మతం, ఆత్మకళ్యాణానికి ఉపకరించవు. మమ్మల్ని తరింపజేయమని ఎవరినివేడుకొనవద్దు. ఎవరు ఎవరినితరింపచేయలేరు. ఆత్మని ఆత్మయే ఉద్ధరించాలి.''ఉద్ధరేతాత్మనాత్మానమ్' ఎవరిని వారె తరింపజేసుకోవాలి. హృదయాన్ని విపులము, ఉదారము ఉన్నతము చేసుకోవాలి. మహాత్ములు కావాలి. అహంభావంవదలి అందరిని ఆత్మ దృష్టితో చూడాలి. హృదయం అమృత సరోవరంగా మారి ప్రేమకు ఉద్గమస్థానమై, గంగా ప్రవాహం వలె, స్వపర బేధం లేకుండా అందరిపై ప్రవహించాలి. '' నళినీదళమంభసా'' కమల పత్రంపై నీటి బిందువు వలె, ప్రపంచంలో సంచరిస్తూ గూడా, ప్రపంచ విషయ వాసనలు అంటకుండా చూచుకోవాలి. అందరిని ఆత్మీయతతో చూడాలి. మహత్వాన్ని చూపాలి. తల ఎత్తుకొని తిరగాలి.

ఆత్మజ్ఞానంతో పరలోకాన్ని పరిపూర్ణ ఆనందమయం చేసుకోవాలి. మృత్యువు నీకు దుఃఖాన్ని కలిగించకూడదు. ఒక ఆట వలె భావించగలగాలి. మృత్యువు కొరకై సంసిద్ధం కావడానికి, ఆత్మ యొక్క విశుద్ధ స్వరూప చింతనను ఈనాడే ప్రారంభించాలి. తన మహత్వం యొక్క జ్ఞానం కలిగినపుడు మాయా-మోహముల యొక్క బంధాలన్నీ తెగిపోతాయి. ఆనందదాయకమైన దృష్టి కలుగుతుంది. తుచ్ఛమైన స్వార్థపూరిత.మైన ఆలోచనలు వదలి గొప్ప ఆత్మ మందిరం యొక్క సింహద్వారం వద్ద నిలచి. ''సోऽహం'' అని సింహనాదం చేయాలి. ''ఆ పరమాత్మయే నేను'' అని.

# భూత బాధలు - వాటి నివారణ

సామాన్య శ్రేణికి చెందిన లేక నికృష్టమైన జీవితం గడిపినవ్యక్తి, లాలస పీడ, మోహగ్రస్థ అవస్థలలో శరీరాన్ని వదలడంలో పిశాచ జన్మను పొందుతారని ఇదివరకే చెప్పడం జరిగింది. ఈపిశాచ జన్మలో ఆత్మకు విశేషమైన ఉన్నతి లభించదు. అసంతృప్తి, ద్వేషం,అసూయ మొదలైన దుర్గుణాల వల్ల ప్రేరితములై ఈభూతములు ఇతరులకు కష్టాలు కలిగిస్తాయి, భయపెడతాయి. కొన్ని అత్యంత మోహగ్రస్త పూరితం కావడం వల్ల భూతాలుగా మారి తన ప్రియజనులవద్ద గడపటానికి ప్రయత్నిస్తాయి, ఇవి హని కలిగించవు గాని, తమ ప్రియజనుల నుండి తమ వాసనలను తృప్తిపరచుకోవడానికి యాచన చేస్తాయి. మనుష్యులవలె వీటికి స్థూలశరీరం ఉండదుగదా।అందువల్ల అన్న , పానీయముల అవసరం వీటికి ఉండదు. వాయురూపంలో వుండే సూక్ష్మ శరీరాలకుఅన్న, జలముల వంటి స్థూల వస్తువులను ఆరగించే అవకాశం వుండదు. కాని వాసనలు మాత్రం జాగృతమై వుండటంవల్ల, పూర్వజన్మలో వలె ఇంద్రియసుఖాలను అనుభవించాలని కోరుకుంటాయి.మరణ శయ్య మీద ఉన్న కొందరు వ్యక్తులు స్వాధిష్టమైన భోజనాన్ని కోరడం మనం చూస్తుంటాము. అటువంటి ఆహారం వారికి అందించబడుతుంది. కాని వాటిని తినలేరు. సరిగా దాదాపుగా అటువంటి దశయే ఈ భూతాలకు కలుగుతుంది. మనుష్య శరీరంలో వున్నప్పుడు అనుభవించిన ఇంద్రియ భోగాలనే ఈ దశలో గూడా అనుభవించాలని కోరుకుంటాయి. కాని అనుభవించలేవు. వృక్ష శరీరంలో వున్న ఆత్మ, పశుదేహంతో అనుభవించే భోగాలను అనుభవించలేవు.వృక్షములు అనుభవించేభోగాలను పశువులు అనుభవించలేవు.ప్రతి జాతికి గల స్వాదింద్రియములు ప్రత్యేకంగా వుంటాయి. అలాగే భూత ప్రేతములు మనుష్య శరీరముల స్వాదింద్రియాలను కలిగి ఉండక పోవడంవల్ల, మనుష్య శరీరానికి సంబంధించిన భోగాలను అనుభవించలేవు.అందువలన వాటికి

అశాంతి పెరుగుతుంది. ఆ అసంతృప్తిని దగ్గర వారిపై చూపి వారికి కష్టాలు కలిగిస్తాయి. కొందరు వృద్ధాప్యంలో పరిపక్వస్థితిలో మరణిస్తారు. పిల్లల యడ వారికి మమత, స్నేహం, సహాయత, క్షమలతో గూడిన భావం వుంటుంది. ఇంద్రియములు తృప్తి పొందివుంటాయి. అట్టివారు ప్రేతజన్మ పొందినపుడు, ఇంటిలోని వారికి సహాయం చేయడానికి ప్రయత్నం చేయడం కద్దు. ఆపదల నుండి నివారించడానికి హెచ్చరికలు చేస్తాయి. కష్టములను నివారించడానికి ఎక్కువగా ప్రయత్నం చేస్తాయి . దీని వలన లభించిన సూచనలను గ్రహించి ఆచరించకపోతే, బంధువులకు హాని కలుగుతుంది. మనస్సుకు ఒక లక్షణం వున్నది. స్వయంగా తాను తృప్తి పొందలేక పోతే, ఇతరులు ఆ తృప్తిపొందడంవల్ల సంతోషిస్తుంది. చిన్నతనంలో బొమ్మలతో ఆడుకోవడం , పెద్దవారైన తర్వాత బాగుండదు. అందువల్ల చిన్న పిల్లలకు ఆ బొమ్మల నిచ్చి ఆడించి సంతోషిస్తారు. ఆవిధంగా ప్రేతములు , ఇతరులకు ఆదేశాలిచ్చి తినిపించి ఆనందిస్తాయి. తద్దినాలు పెడుతూ బ్రాహ్మణ భోజనం పెట్టటం వల్ల ప్రేతరూపములో ఉన్న పితరులు సంతోషిస్తారు. ఇతరులు తృప్తిగా భోజనం చేయడం వల్ల వారు తృప్తి చెందుతారు.

భూత ప్రేతములను 7 తరగతులుగా విభజించవచ్చు.

(1) కాల్పనిక భూతములు - మనుష్యుల భయం, ఆశంక, విశ్వాసం, సంకల్పం ద్వారా స్వయంగా సృష్టించుకుంటారు.

(2) రోగభూతములు

(3) మృతులైన వ్యక్తులశరీర విద్యుత్పరమాణువులు స్వతంత్ర శక్తులు గాతయారు కావడంవల్ల

(4) ఇంద్రియభోగములయందు లాలస, వాసన, ప్రతిహింస లతో వేగిపోయే పిశాచగుణాలు

(5) తన వైభవము, స్థానము, కుటుంబము, మిత్రులపై అపరిమితమైన ఆసక్తి కలిగిన వారు భూతములుగా మారడంవల్ల

(6)తాంత్రిక సాధనల ద్వారా సిద్ధి పొందిన సంకల్ప ప్రతిమలు ఛాయాపురుషులు,యక్షిణులుమొ॥

(7)జీవన్ముక్తి నొందిన ఆత్మలు - సత్కర్మల యందు ప్రేరణ, సహాయం అందించేవారు.

ఇందులో మొదటి 5 తరగతులూ, మనుష్యులకు హాని కలిగిస్తాయి. 5వరకం హానితో పాటు,లాభం గూడా చేకూరుస్తాయి. 6,7 జాతులు పూర్తిగా మంచినే చేస్తాయి.

(1) కాల్పనిక భూతాలు మూర్తీభవించిన భయమే. ఆశంక, భయం దృఢమై విశ్వాసంగా మారుతుంది. దాని ఆకృతిని చూపుతుంది, హిప్నటిజంతో లేని వస్తువులు వున్నట్లుగా భ్రమ కలుగు తుంది. మనిషి కర్రగా, కర్రమనిషిగా భ్రమకలుగుతుంది. భయంవల్ల బుద్ధి భ్రమ కలుగుతుంది. ఆశంక యొక్క ఛాయను ఇంద్రియములు అనుభవిస్తాయి. దయ్యం ఎదురుగా నిలబడినట్లు కళ్ళు భ్రమ చెందుతాయి. అవి శబ్దం చేస్తున్నట్లు,మాట్లాడుతున్నట్లు, చెవులు భ్రమిస్తాయి. ఆ అనుభవాలు సత్యమైనట్లుగా భ్రమ కలుగుతుంది. ఈ కాల్పనిక భూతాలు పట్టిన వారికి వాస్తవం తెలియదు.

(2) మెదడు చెడిపోయినపుడు, పిచ్చి - ఉన్మాదం కలిగినప్పుడు మనుష్యుల యొక్క చేష్టలు, ఆకృతి, అలవాట్లు, వాక్కు, రుచి విచిత్రంగా మారిపోతాయి. పిచ్చి మాటలు మాట్లాడుతారు .పిచ్చిపనులు చేస్తారు. ఈ ఉన్మాద చేష్టలను గురించి ఆయుర్వేదశాస్త్రంలో విస్తృతంగా వర్ణన చేయబడింది. భూత-ప్రేత-పిశాచముల వలన కలిగిన ఉన్మాదచేష్టలు గూడా వాటిలో రోగలక్షణాలుగానే వర్ణింపబడ్డాయి.గుప్త మనస్సులో అసంతృప్తి మిగిలినపుడు,అది ఒకానాక సమయంలో మృగీ-మూర్ఛారూపంలో వ్యక్తం కావచ్చు. ఎవరైనా ఆ స్థితిలో పడినపుడు యుక్తా-యుక్త విచక్షణ నశించి, మస్తిష్కీయ జ్ఞానతంతులు అలజడి చెంది,దయ్యం పట్టినట్లు పిచ్చి చేష్టలు

చేస్తారు. కొత్తగా అత్తవారింటికి వెళ్ళినకొత్త కోడళ్ళు అక్కడి వాతావరణం నచ్చినపుడు, ఉద్విగ్నత వల్ల మానసిక తంతువులపై వత్తిడి పొంది, దయ్యం పట్టినట్లు పిచ్చిగా ప్రవర్తిస్తారు. ఇతరుల దృష్టిని తమ వంకకు ఆకర్షించుకోవాలనే ప్రవృత్తి చాలా మందికి వుంటుంది. ఆ ప్రేరణవల్ల కొందరు దొంగ భూతావేశాన్ని ప్రదర్శిస్తారు. ఇది గూడా ఒక రకమైన మానసిక బలహీనత మాత్రమే. ఆ ప్రసన్నత,అసంతృప్తి పొందిన కొందరు తమ కుటుంబ సభ్యులకు కష్టంకలిగించి, బాధపెట్టి, ఖర్చుచేయించడం కొన్ని భూతాలు చేస్తుంటాయి. టక్కరి నౌకర్లు, మోసంచేసే ఇరుగు పొరుగు వారు, దోపిడీదారులు, భూతాలవంటివారే. ఇది ఒక సామాజిక ఉన్మాదమే.

(3) పంట కోసి , నూర్పిడి చేసిన తర్వాత గూడా, పొలంలో కొన్ని గింజలు పడి మొలిచి పంటకు వస్తాయి. అదే విధంగా కొన్ని ఇండ్లలో కొందరు అసాధారణ స్వభావం గల వ్యక్తులు నివసించి వుండవచ్చు.లేదా కొన్ని అసాధారణమైన సంఘటనలు జరిగి వుండవచ్చు, వారికి లేదా వాటికి సంబంధించిన కొన్ని పరమాణువులు మిగిలి వుండవచ్చు. ఆ పరమాణువులు అనుకూల పరిస్థితులు ఏర్పడినప్పుడు అదృశ్య వ్యక్తులవలె స్వతంత్ర శక్తిని పొందుతాయి.ఒక ఇంట్లో చాలాకాలం ఒక వేశ్య నివశించేది. ఆ ఇంట్లో ఒక సదాచారియైన పురుషుడు ప్రవేశించాడు.అతడు గొప్ప సంయమి, బ్రహ్మచారి. తన సమయాన్ని ఎక్కువగా ఆధ్యాత్మిక వ్యాసంగంలో గడిపేవాడు.కాని ఆ యింట్లో ప్రవేశించిన దగ్గరనుండే ప్రతినిత్యం రాత్రిపూట అతనికి స్వప్న దోషం కలిగేది,స్వప్నంలో అతనికి ఒక చక్కని యువతి కనిపించేది.తన చేష్టలతో అతడిని భ్రమ పెట్టేది.ఒక రోజున అతడు బజారుకు వెళ్ళినపుడు అక్కడ అదే స్త్రీ ఒకచోట కనిపించింది. అతనికి చాలా ఆశ్చర్యం కలిగింది. అతడు గాబరాపడి మావద్దకు వచ్చాడు.జరిగినదంతా విశదంగా అతని వల్ల తెలుసుకున్నాము. ఆ స్త్రీ అదే ఇంట్లో వేశ్యగా నివశించేదని తెలిసింది. ఆ వేశ్యకు సంబంధించిన కొన్ని విద్యుత్కణాలు

ఆ ఇంటిలో మిగిలి ఉన్నాయి. అవి ప్రత్యేక వ్యక్తిత్వాన్ని సంతరించుకున్నాయి. దాని వల్లనే ఈ గందరగోళం జరుగుతున్న ది. అందువల్ల అతడిని వెంటనే ఆ ఇంటిని ఖాళీచేసి వెళ్ళుమని చెప్పాము. తరువాత అతడికి అటువంటి సంఘటనలు ఎదురుకాలేదు.

చారిత్రక ప్రదేశాలలోనూ, తీర్థ స్థలాలలోనూ అప్పుడప్పుడు ప్రాచీనకాలానికి చెందిన వారు దర్శనమిస్తూవుంటారు. బృందావనంలోని సేవాకుంజంలో అప్పుడప్పుడు శ్రీకృష్ణ మూర్తి దర్శనమిస్తూవుంటాడు. రాసలీల గూడా కనిపిస్తూ వుంటుంది. ఆ దృశ్యాలకు కారణం అక్కడి నివసించిన దివ్య పురుషులు వదలిన తేజస్సు వేలాది సంవత్సరాలుగా నిలచి ఉండటమే కురుక్షేత్రం, ఇంద్రప్రస్థం మొదలైన చారిత్రాత్మక ప్రదేశాలలో మహాభారత కాలానికి సంబంధించిన దృశ్యాలు కనిపిస్తుంటాయి. తీర్థముల వాతావరణంలో ఒక విశేషం ఉంటుంది. అక్కడ ఒకప్పుడు నివసించిన ప్రఖ్యాత మహాపురుషుల ప్రభావం ఏదో ఒక రూపంలో దర్శనమిస్తూ వుంటుంది. అనుకూలమైన మనో భూమి కలవారు విశేషరూపంలో ప్రభావితులవుతూవుంటారు. మనుష్య శరీరాలపై కొంత అసాధారణ ప్రయోగంజరిగిన చోట్లభూత బాధ వంటి గడబిడ జరుగుతుందనేది స్పష్టం. శ్మశానములు, కబరిస్థాన్, ఫాంసీగర్, జివాఖానే మొదలైన ప్రదేశాలలో వాతా వరణం భయంకరంగా వుంటుంది. ఈ ప్రదేశాలలో శరీర యంత్రాలపై కొంత అసాధారణ ప్రయోగాలు జరిగి వుంటాయి. అందువల్ల అట్టి శరీరాలకు సంబంధించిన కొన్ని పరమాణువులు ఒక చోట చేరి అప్పుడప్పుడు తమ అస్తిత్వాన్ని ప్రకటిస్తుంటాయి. ఆ ప్రదేశాల వద్దకు వెళ్ళినవారికి భయం కలుగుతుంది. హత్యలు మొదలైన దుర్మార్గాలు జరిగిన యిండ్లలో భయావహమైన వాతావరణం నిలచి వుంటుంది. హత్యలు చేసిన వారి శరీరాల నుండి వెలువడిన పరమాణువుల ప్రభావమే అది. వారు చనిపోయి, మరోచోట జన్మించినప్పటికి ప్రేత స్వరూపం చాలా కాలం నిలచి వుంటుంది.

ఈ పరమాణు ప్రేతం ద్వారా విస్మయ జనకమైన భయంకర కార్యాలు జరుగుతుంటాయి.

(4) ఇంద్రియ భోగాలుననుభవించి కూడా, తృప్తి చెంది ఉండని వాసనాగ్రస్త క్షేత్రములు తమ ప్రియజనులపై అత్యాచారాలు చేస్తుంటాయి. బాగా పరిచయం ఉండటం వల్ల తమ కోరికలను వీరి శరీరాల ద్వారా తీర్చుకోడానికి ప్రయత్నిస్తుంటాయి. అన్న పానములకు సంబంధించిన పదార్థాలపై వీటికి కోరిక హెచ్చుగా వుంటుంది. కొన్ని, వృక్షాలను, జీర్ణగృహాలను ఆశ్రయిస్తాయి. కొన్నిటికి దాన పుణ్యాలపైన, తీర్థయాత్రలమీద మోజు కొన్ని తమ ఆజ్ఞలు పాటించాలని అహంకారం ప్రదర్శిస్తాయి. తమ కోరికలను తీర్చుకోవడానికి సంచలనం సృష్టిస్తాయి. తమ కోరికలు తీరగానే వదలి వెళ్ళిపోతాయి.అవి నివసించే ప్రదేశాలను అపవిత్రం చేసేవారిపై అవి కోపగిస్తాయి. మధ్యాహ్నం మధ్యరాత్రి సమయంలో వాటి క్షోభ అతిగా వుంటుంది. ఆ సమయాలలో ఆ ప్రదేశాలలో ఉన్న వారిపై అవి అకారణంగా అత్యాచారం చేస్తాయి. పూర్వజన్మలోని పగకు ప్రతీకారం తీర్చుకోవడానికి అవి ప్రయత్నిస్తాయి.

(5) తనప్రియజనులపై అతిశయ మోహం కలిగివున్న వారు చనిపోయిన తరువాత తమ ప్రబల మోహభావాలకు వశీభూతులై ప్రేతయోనిని పొందుతారు.తాము నివసించిన ఇంటి చుట్టూ తిరిగుతూ వుంటారు.అక్కడి బాల బాలికల ఆట పాటలకు వీరు సంతోషిస్తుంటారు.బాగా వృద్ధులైన వారు మరణించి ఈ స్థితిలో ఉంటారు. వీరు ఎవరికీ,హాని చేయరు,సరికదా, తమ కుటుంబ సభ్యులకు కలగబోయే ఆపదల గురించి హెచ్చరించి ఆపదల నివారణకు సహాయం చేస్తారు.వీరినే పితరులు అని అంటారు.

యువకులుగా మరణించిన వారికి కోరికలు అత్యంత ఉగ్రంగా స్వార్థ పూరితంగా ఉంటాయి.తమ ప్రియజనులకు తమకు బోలిన ప్రేతావస్థను కలుగచేయటానికి ప్రయత్నిస్తారు.అందుకు గాను తమ ప్రియజనులను

చంపడానికి కూడా ప్రయత్నిస్తారు. తరుణావస్థలో తమ పిల్లలను చిన్న పిల్లలుగా వదలి మరణించిన స్త్రీలు ఎక్కువగా ఇటువంటి ప్రయత్నాలు చేస్తారు. (6) తాంత్రిక సాధనలతో ఛాయా పురుషుడు, భైరవి, భవాని, బేతాళుడు, పీర్, జీన్న, పాశాచిని మొదలైన సిద్ధి లభిస్తుంది. అవి వశం చేసుకోబడతాయి. వాటి సహాయంతో ఏ వస్తువునైనా పొందవచ్చు. ఏ పనినైనా చేయించవచ్చు. ఎవరికైనా హాని కలిగించవచ్చు. సేవకులవలె సంకల్పానన్నుసరించి యివి పనిచేస్తాయి. ఈ భూత, పిశాచ, దేవగణాలన్ని సాధకుని శారీరక మానసిక శక్తుల మంధనం వలన ఉత్పన్న మయ్యే అదృశ్యప్రాణులు శారీరక విద్యుత్తు యొక్క పరమాణువులు పరిస్థితిని అనుసరించి ఒక స్వతంత్ర జీవిగా మారతాయి. కాని యివి దేవ దానవ తాంత్రిక విధానాలతో ఉత్పన్నమవుతాయి. ఒక విధంగా యివి మానసపుత్రులే. వీరికి మొదటి నుండి కొంత స్వతంత్ర శక్తి ఉంటుంది అని అనుకుంటారు. కాని వీటికి నిజానికి స్వతంత్రశక్తి ఉండదు. వీటిని సాధకులే ఉత్పత్తి చేస్తారు. అతని శ్రద్ధ సాధన ఎంత ధృడంగా ఉంటే ఈదేవ దానవుల కార్యశక్తి అంత పటిష్టంగా ఉంటుంది. బలహీనులైన సాధకులు వశం చేసుకొన్న దేవ-దానవ గణాలు పెద్ద పనులు చేయలేవు. ధృడమైన మానసిక బలం కలిగిన సాధకుల వశంలో ఉన్న గణాలు బలవంతమై ఇతరులను పరాజితం చేయగలవు. మరణాది భయంకర క్రియలను ఈసంకల్పపుత్రుల ద్వారా జరుపవచ్చు.

(7) జీవన్ముక్తి పొందిన ఆత్మలు మనుష్యులను శుభమైన కార్యములు చేసేలా ప్రేరేపిస్తాయి. మించి పనులు చేసే వారి యెడ ప్రసన్నత కలిగి ఉంటాయి. తమ స్వాభావిక ఔదార్యం కారణంగా ప్రజల ఉన్నత కార్యాలలో సహాయ పడతారు. వీరి వలన సమాజానికి హితం కలుగుతుంది. అంతరిక్షములో అనేక మంది సిద్ధులైన మహాత్ములు, మహాపురుషులు, సూక్ష్మశరీరాలతో ఉంటారు. వారు సమయానుసారంగా మానవులకు సత్కార్యాలలో సహాయపడుతుంటారు.

జీవన్ముక్తులైన ఆత్మలుగాక, తక్కిన తరగతులకు చెందిన భూతగణాలు లాభంకన్న హానినే ఎక్కువగా కలిగిస్తాయి. లాభం కలిగించడాన్ని గురించి ప్రసక్తి అనవసరం. ఎందుకంటే దానివల్ల నష్టం లేదు. హాని కలిగించటం గురించే చింత.అంతా భూతాలు కలిగించే హానిని నివారించడం ఎలాగనేదే మనం ఆలోచించవలసిన విషయం.

ప్రేతముల ఉత్పాతాల నుండి ఏవిధంగా మనని రక్షించుకోవచ్చు ? ఈ ఉత్పాతం ఎంత చిన్నదైనా ఆ పరిస్థితులలో పొందే దౌర్భాగ్యం, భయం, కష్టం, దుఃఖం ఎంతో కొంత ఉంటుంది. అనుభవ పూర్వకంగా మేము చేప్పే విషయం, భూతాల సంఖ్య ఎంత ఎక్కువగా వున్నదో వాటిలో 2/3 వంతు భయం, కల్పన మాత్రమే. మానసిక దౌర్బల్యం కారణంగా ప్రజలు కాల్పనిక భూతాలను తయారుచేసుకుంటారు. వాటిని చూచి దడుచుకుంటారు. అజ్ఞానము, కుసంస్కారాలు, ఆత్మిక నిర్బలత, అంధవిశ్వాసాలు కారణంగా ఈ కాల్పనిక భూతాలు ఉత్పన్నమవుతాయి. సాహసం, ఆత్మవిశ్వాసం కలిగిన వారిని ఇవి దరిచేరవు. రాత్రి పూట ఎలుకలు చేసే అల్లరి కూడా దయ్యాలు చేసే పనిగా భ్రాంతి కలుగుతుంది. కోతులు రాళ్ళు విసిరితే అవి దయ్యాలు చేసే పని అనుకుంటారు. ఎవరో దూర్తులు ఈపనులు చేసినా గూడా దయ్యాలు చేసినట్లు చెప్పుకుంటారు. కారణం తెలియక భయం కలుగుతుంది.

మిధ్యాభ్రమలకు, అంధ విశ్వాసాలకు వ్యతిరేకంగా ఉద్యమం లేవదీయడం అవసరం. దాంతో మూడింట రెండు వంతుల భూతాలు మాయమవుతాయి. మిగిలిన మూడవ వంతులో సగం మనుష్య శరీరాలనుండి బయల్వెడలే విద్యుత్తు పరమాణువుల స్వతంత్రశక్తి కావచ్చు. వాటి ప్రభావం ఎక్కువగా వున్న ప్రదేశాలలో భయం కలుగుతుంది. అది ఎవరైనా ఒంటరిగా ఉండటం వల్ల జరుగుతుంది. ఎక్కువ మంది మనుష్యులు తిరిగితే వాటి ప్రభావం తగ్గిపోతుంది. వీటి శక్తి తక్కువ, తమ రూపం చూపటం నిద్రలో స్వప్నాలలో కనిపించటం, శబ్దాలు వినిపింప జేయటం, భయపెట్టడం చేస్తాయి.

భయంతో హాని కలుగుతుందేగాని, యివి స్వయంగా ఎవరికి హాని చేయలేవు. ఈ గందర గోళం జరిగే యిళ్ళను ఆవుపేడ, ఫినాయిలు, మొదలైన వాటితో తరచుగా శుభ్రం చేయాలి. తలుపులు వేసి లోపల వేపాకు ధూపం వేయాలి, హవనము, యజ్ఞము చేయడం గూడా మంచిది. జాగరణ, ధార్మిక ఉపన్యాసాలు, భజనలు, సంకీర్తనలు, శంఖధ్వని చాలా ఉపయోగపడతాయి.

ప్రేతోన్మాదము యొక్క మానసిక చికిత్స ప్రారభించడంతో పాటు, రోగికి బలవర్ధకమైనఆహారం ఇస్తుండాలి. బ్రాహ్మిశతావరి, ఉసిరి, సాలభ, గోరఖముండి, శంఖ పుష్పి వస మొద లైన ఓషధులను సేవింపజేయాలి. బ్రాహ్మి, ఉసిరిక తైలాలతో తలంటాలి. శరీరానికి మర్దన చేయాలి. అతడు నివసించే ప్రదేశానికి దూరంగా తీసుకపోయే చికిత్స చేయాలి. సంతోషంగా ఉల్లాసంగా ఉండేటట్లు చూడాలి. సానుభూతి చూపాలి. కొందరు బలహీనులకు తమకు పట్టిన దయ్యం చాలా శక్తివంతమైనదని అది వదలదని మూఢనమ్మకం పట్టి పీడుస్తుంది. అటువంటి వారికి నాటకీయ పద్ధతిలో అద్భుతంగా విచిత్రంగా కనిపించే భూత వైద్యంలాంటి ప్రక్రియలు చేసి భయం పోగొట్టవచ్చు.

పాశ్చాత్యరీతుల ననుసరించి ప్లేన్‌చిట్ ఆటోమాటిక్ రీడింగ్ పద్ధతి ద్వారా తమాషా మన దేశంలో కూడా కొన్ని చోట్ల చేస్తున్నారు. అది మొదట్లో మేము గూడా సరియైనదని భావించాముగాని, తరువాత అవి గూడా మానసిక శక్తులతో ఆడుకొనే ఆటగా అర్థమయింది. ఈ పద్ధతిలో చనిపోయిన వారి ఆత్మలనుండి సందేశాలు అందటం అనేది సందేహాస్పదం. అందువల్ల ఇటువంటి సందేహాస్పద ప్రక్రియల జోలికి పోవద్దని మా పాఠకులకు సలహా ఇస్తున్నాము. మనంతట మనం భూత ప్రేతాలతో సంబంధం పెట్టుకోవడానికి ప్రయత్నించటం మంచిది గాదు. భూత బాధ నుండి త్వరగా విముక్తి చెందే ప్రయత్నాలు ముఖ్యం.

# మిమ్ము దేవతలుగా మార్చే చిన్న పుస్తకములు

| | | |
|---|---|---|
| 1 | బ్రహ్మపురాణ కథలు | 6.00 |
| 2 | గాయత్రీ మంత్రలేఖనం | 5.00 |
| 3 | గహనా కర్మణోగతిః | 5.00 |
| 4 | బాలలకోసం గాయత్రీ చాలీసా చిత్రావళి | 5.00 |
| 5 | గాయత్రీ హవనవిధి | 5.00 |
| 6 | యుగయజ్ఞ పద్ధతి | 4.00 |
| 7 | సంస్కారముల పుణ్యపరంపర | 4.00 |
| 8 | సందేహాలు సమాధానాలు | 4.00 |
| 9 | గృహలక్ష్మీ ప్రతిష్ఠ | 4.00 |
| 10 | ప్రాణాంతక వ్యసనాలు | 4.00 |
| 11 | వివాహ సంస్కార వివేచన | 4.00 |
| 12 | ధైర్యం విడువకండి | 2.00 |
| 13 | గాయత్రీ సమస్యలకు ఒక విలక్షణ పరిష్కారం | 2.00 |
| 14 | మనగౌరవగరిమ | 2.00 |
| 15 | మానసిక సంతులనం | 2.00 |
| 16 | గాయత్రీ ఉపాసన చాలీసా | 2.00 |
| 17 | గాయత్రీ మహావిజ్ఞాన్ 1వ భాగం | 24.00 |
| 18 | గాయత్రీ మహావిజ్ఞాన్ 2వ భాగం | 24.00 |
| 19 | గాయత్రీ మహావిజ్ఞాన్ 3వ భాగం | 18.00 |
| 20 | ఆత్మకథ | 15.00 |
| 21 | కల్పసాధన | 12.00 |
| 22 | నేను ఏమిటి ? | 8.00 |
| 23 | అమృత కలశం | 25.00 |
| 24 | ఏకాంత సహచరులు | 10.00 |

## గాయత్రీ శక్తిపీఠం

నారాకోడూరు 522 222 గుంటూరుజిల్లా ఆంధ్ర

చదవండి ! చదివించండి !!

వేదమూర్తి, తపోనిష్ఠ, నవయుగ ద్రష్ట పండిత శ్రీరామశర్మ ఆచార్య

వందనీయ మాతా భగవతీదేవి శర్మ గార్ల సూక్ష్మసంరక్షణలో

# గాయత్రీ పరివార్

(ప్రజ్ఞా ప్రచోదనా మాసపత్రిక)

సంపాదకులు : డా॥ తుమ్మూరి

## వేదమాత గాయత్రీ ట్రస్టు

## గాయత్రీ శక్తి పీఠం

నారాకోడూరు - 522 222. ఫోన్ : 0863 - 534440

సం॥చందా : రు. 50/- ఆజీవన చందా : రు. 500/-

**గాయత్రీ యజ్ఞంలో పాల్గొనండి !**

**యజ్ఞాగ్నిలో మీ దుర్వ్యసనాలను ఆహుతులివ్వండి !**

ఉత్తర ప్రత్యుత్తరాలు హిందీ, ఇంగ్లీషులో చేయవచ్చు.

## గాయత్రీ తీర్థ్

శాంతికుంజ్, హరిద్వార్ - 249 411

## 21వ శతాబ్దం ఉజ్జ్వల భవిష్యత్తు